ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

Telephone : 2343

సంపుటి 9 : సంచిక 66 | విజయవాడ, సెప్టెంబరు 6, 1968 శుక్రవారం | పేజీలు 6 : 12 పైసలు

చందా రేట్లు

	పోస్టు ద్వారా	పోస్టు ద్వారా
	ఉ.పై.	ఉ.పై.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, పో.బా.నెం. 124 విజయవాడ-2.

కాఫీని ప్రేమించేవారికి ఒక వరప్రసాదం!

సిరిటోన్

ఇప్పుడు మనోహరమైన కాఫీతో కూడ లభిస్తున్నది!

సిరిటోన్ పుష్కలమైన కోకోతో కూడ లభిస్తున్నది.

గ్రామ ప్రాంతాలలో విరివిగా చౌకబియ్యం దుకాణాల ప్రారంభం

దుర్భిక్ష పరిస్థితి దృష్ట్యా అన్ని జిల్లాల కలెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం

మధ్యప్రదేశ్ నుంచి 50 వేల టన్నులమేరకు జొన్నల సరఫరాకు కేంద్రం అంగీకారం

మిగులు జిల్లాలనుంచి వచ్చేరెండుమాసాలలో దాదాపు 75 వేల టన్నుల బియ్యం సేకరణ

వినియోగదారుల సహకారంతో ప్రస్తుత క్లిష్టస్థితిని అధిగమించగలమని విశ్వసిస్తున్నట్టు మంత్రి శ్రీ రాజు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబరు 5—

రాష్ట్రంలో ఏర్పడిన దుర్భిక్ష పరిస్థితి దృష్ట్యా, ధరలలో పెరుగుదలదృష్ట్యా నిర్ణీతమైన ధరలకు ఆహారధాన్యాలను చాలినంతగా సరఫరాచేయడానికి వీలుగా గ్రామ ప్రాంతాలలో చౌక దుకాణాలను ప్రారంభించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.

ఈ విషయాన్ని సివిల్ సప్లయిలమంత్రి శ్రీ వి. బి. రాజు నేడిక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

గ్రామ సర్పంచ్, కరణం నిర్ణీతమైన ధరలకు ఆహారధాన్యాలను పక్షపాతంగా పంపిణీచేసే బాధ్యతను పంయుక్తంగా నిర్వహించవలసివుంటుందని ఆయన అన్నారు.

విడుదు రాష్ట్రమంతటా అయిదువేల చౌకధాన్యం దుకాణాలు ఏర్పాటైనవి.

జొన్నలను, మైలోను సమృద్ధిగా సరఫరా చేయగలమని కలెక్టర్లకు తెలియపరచినట్టు మంత్రి ప్రకటించారు.

పేద ప్రజలకు తిండిగింజలు న్యాయమైన ధరలకు లభించేటట్టు చూడవలసిందిగా కలెక్టర్లను తాము కోరినట్టు మంత్రి శ్రీ రాజు చెప్పారు.

తృణ ధాన్యాల వాడకాన్ని పరిమితం చేసి, గ్రామ ప్రాంతాల ప్రజలకోసం బియ్యాన్ని పొదుపుచేయాలని పట్టణ ప్రాంతాలలోని ప్రజలకు మంత్రి విజ్ఞప్తి చేశారు. గోధుమ, గోధుమ ఉత్పత్తి పుష్కలంగా లభించగలవని ఆయన హామీ ఇచ్చారు.

ధరలను తగ్గించడంలో ప్రభుత్వంతో సహకరించాలని ప్రయివేట్ వర్తకులను కోరుతూ, ప్రభుత్వం తిరిగి కంట్రోల్స్‌ను విధించవలసిన పరిస్థితి సృష్టించరాదని హెచ్చరించారు.

రాజధాని ప్రజల అవసరాలను తీర్చడానికి నగరంలోని గిడ్డంగులలో కావలసినన్ని మేలిరకం బియ్యం విల్వలు కలవని శ్రీ రాజు ప్రకటించారు.

ప్రభుత్వం నగరంలో ప్రతినెల ఎనిమిది వేల టన్నుల చొప్పున సన్నరకంబియ్యాన్ని విడుదలచేస్తున్నదని, స్వల్పాదాయ వర్గాల అవసరాలు పూర్తిగాను, అధికాదాయవర్గాల ప్రజల అవసరాలలో పగం భాగాన్ని తీర్చగలవని ఆయన వివరించారు.

అంతేకాకుండా, మార్కెట్‌లో ఎట్టి నిర్బంధాలు లేకుండా బియ్యం లభ్యం కాగలవని. నెలవారి వాడకం 11,500 టన్నులు పుండగలదని అంచనావేశారని ఆయన ప్రకటించారు.

ఈ చర్యల దృష్ట్యా ఎక్కడో ఏదో అక్రమం జరిగితే తప్ప ధరలు పెరగడానికి కారణం కానరావడంలేదని ఆయన పేర్కొన్నారు.

కార్డుదారులలో స్వల్పాదాయ వర్గాల ప్రజలు పూర్తి రేషన్‌ను, అధికాదాయ వర్గాల ప్రజలు సగంభాగాన్ని రేషన్ దుకాణాల నుంచి పొందడానికి హక్కుకలదని మంత్రి ప్రకటించారు.

కార్డుదారులలో ఎవరికైనా తన కోటా రేషన్‌ను ఏ రేషన్ దుకాణదారైనా విరాకరించినప్పుడు అతనిపై రేషన్ అధికారులకు ఫిర్యాదుచేయవచ్చునని ఆయన చెప్పారు.

మధ్యప్రదేశ్ నుంచి ఆంధ్రకు 50,000 టన్నుల జొన్నలను సరఫరా చేయడానికి కేంద్రం అంగీకరించిందని, అందులో దాదాపు ఏడువేల టన్నుల వరకు జిల్లాలకు వెంటనే రవాణా అవుతుందని శ్రీ రాజు ప్రకటించారు.

రాష్ట్రప్రభుత్వం 80,000 టన్నుల మైలోను కోరగా, 13 000 టన్నులను మాత్రం వెంటనే విడుదల చేయడానికి కేంద్రం సమ్మతించినట్టు ఆయన వెల్లడించారు.

కొద్దిమొత్తాలలో స్థానికంగా వాడకంలేని ఉప్పుడు బియ్యం మినహాగా రాష్ట్రం నుంచి అన్నిరకాల బియ్యం ఎగుమతిని నిలుపుదల చేసినట్టు మంత్రి తెలియజేశారు.

ఆరున్నర లక్షల టన్నుల బియ్యం సేకరణ

రాష్ట్రప్రభుత్వం క్రిందటి నెలవరకు ఆరున్నర లక్షల టన్నుల బియ్యాన్ని సేకరించిందని, ఇంత మొత్తంలో బియ్యం సేకరణ మున్నెన్నడు జరగలేదని ఆయన పేర్కొన్నారు.

ఆ మొత్తంలో 320 వేల టన్నుల బియ్యం ఎగుమతి అయ్యాయని ఆయన చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం మొత్తం నాల్గు లక్షల టన్నులను ఎగుమతి చేయడానికి అంగీకరించినట్టు ఆయన తెలిపారు.

ప్రస్తుతం గిడ్డంగులలో 137 వేల టన్నుల బియ్యం విల్వ వున్నవని, రానున్న రెండు మాసాలలో మిగులు జిల్లాల నుంచి దాదాపు 75వేల టన్నుల బియ్యాన్ని సేకరించడానికి ప్రభుత్వం సంకల్పించిందని శ్రీ రాజు ప్రకటించారు.

ఈ మొత్తం రానున్న నాల్గుమాసాల వరకు రాష్ట్రావసరాలను తీర్చడానికి చాలగలదని భావిస్తున్నట్టు ఆయన చెప్పారు.

ఆహారధాన్యాల సరఫరా విషయమై ఆందోళనకు ఏమాత్రం తావులేదని, వినియోగదారులు సహకరించిన పక్షంలో పరిస్థితిని అధిగమించగలమని ప్రభుత్వం విశ్వసిస్తున్నట్టు ఆయన ప్రకటించారు.

రవాణా సమస్య

రాష్ట్రప్రభుత్వం ఈ సంవత్సరం ఆరున్నర లక్షల టన్నుల బియ్యాన్ని సేకరించిందని, ఇంత మొత్తంలో బియ్యం సేకరణ మున్నెన్నడు జరగలేదని ఆయన పేర్కొన్నారు.

ఆ మొత్తంలో 320 వేల టన్నుల బియ్యం ఎగుమతి అయ్యాయని ఆయన చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం 2,500 వేల టన్నుల బియ్యాన్ని పొదుపుచేయాలని పట్టణ ప్రాంతాలలోని ప్రజలకు మంత్రి విజ్ఞప్తి చేశారు. గోధుమ, గోధుమ ఉత్పత్తి పుష్కలంగా లభించగలవని ఆయన హామీ ఇచ్చారు.

ధరలను తగ్గించడంలో ప్రభుత్వంతో సహకరించాలని ప్రయివేట్ వర్తకులను కోరుతూ, ప్రభుత్వం తిరిగి కంట్రోల్స్‌ను విధించవలసిన పరిస్థితి సృష్టించరాదని హెచ్చరించారు.

రాజధాని ప్రజల అవసరాలను తీర్చడానికి నగరంలోని గిడ్డంగులలో కావలసినన్ని మేలిరకం బియ్యం విల్వలు కలవని శ్రీ రాజు ప్రకటించారు.

ప్రభుత్వం నగరంలో ప్రతినెల ఎనిమిది వేల టన్నుల చొప్పున సన్నరకంబియ్యాన్ని విడుదలచేస్తున్నదని, స్వల్పాదాయ వర్గాల అవసరాలు పూర్తిగాను, అధికాదాయవర్గాల ప్రజల అవసరాలలో పగం భాగాన్ని తీర్చగలవని ఆయన వివరించారు.

అంతేకాకుండా, మార్కెట్‌లో ఎట్టి నిర్బంధాలు లేకుండా బియ్యం లభ్యం కాగలవని. నెలవారి వాడకం 11,500 టన్నులు పుండగలదని అంచనావేశారని ఆయన ప్రకటించారు.

ఈ చర్యల దృష్ట్యా ఎక్కడో ఏదో అక్రమం జరిగితే తప్ప ధరలు పెరగడానికి కారణం కానరావడంలేదని ఆయన పేర్కొన్నారు.

కార్డుదారులలో స్వల్పాదాయ వర్గాల ప్రజలు పూర్తి రేషన్‌ను, అధికాదాయ వర్గాల ప్రజలు సగంభాగాన్ని రేషన్ దుకాణాల నుంచి పొందడానికి హక్కుకలదని మంత్రి ప్రకటించారు.

కార్డుదారులలో ఎవరికైనా తన కోటా రేషన్‌ను ఏ రేషన్ దుకాణదారైనా విరాకరించినప్పుడు అతనిపై రేషన్ అధికారులకు ఫిర్యాదుచేయవచ్చునని ఆయన చెప్పారు.

మధ్యప్రదేశ్ నుంచి ఆంధ్రకు 50,000 టన్నుల జొన్నలను సరఫరా చేయడానికి కేంద్రం అంగీకరించిందని, అందులో దాదాపు ఏడువేల టన్నుల వరకు జిల్లాలకు వెంటనే రవాణా అవుతుందని శ్రీ రాజు ప్రకటించారు.

రాష్ట్రప్రభుత్వం 80,000 టన్నుల మైలోను కోరగా, 13 000 టన్నులను మాత్రం వెంటనే విడుదల చేయడానికి కేంద్రం సమ్మతించినట్టు ఆయన వెల్లడించారు.

కొద్దిమొత్తాలలో స్థానికంగా వాడకంలేని ఉప్పుడు బియ్యం మినహాగా రాష్ట్రం నుంచి అన్నిరకాల బియ్యం ఎగుమతిని నిలుపుదల చేసినట్టు మంత్రి తెలియజేశారు.

ఆరున్నర లక్షల టన్నుల బియ్యం సేకరణ

రాష్ట్రప్రభుత్వం క్రిందటి నెలవరకు

1968 సెప్టెంబర్ 6 శుక్రవారం
శ్రీ కీలకనామ సంవత్సర
భాద్రపద పూర్ణిమ
పూర్ణిమ: రా॥ 3.37 శతభిషం: రా॥ 1.56
వర్జ్యం: సా॥ 9.15 నుంచి 10.50 వరకు

1968 సెప్టెంబర్ 7 శనివారం
శ్రీ కీలకనామ సంవత్సర
భాద్రపద బహుళ పాడ్యమి
పాడ్యమి రా॥ 3.19 పూర్వాభాద్ర: రా॥ 2.18
వర్జ్యం: ఉ॥ 8.26 నుంచి 9.04 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

బలవంతపు ఓటింగ్

మన ప్రజలలో అధిక సంఖ్యాకులు నిరక్షరులే కావచ్చు కాని, వారి రాజకీయ చైతన్యాన్ని మనం తక్కువ అంచనా వేయనక్కరలేదు.

మనకు ప్రజాస్వామ్యం, పార్లమెంటరీ వ్యవస్థ, ఎన్నికలు, వయోజనుల ఓటింగ్ హక్కు మొదలైనవి కొత్త కావచ్చు. వాటి నిర్వహణలో కొన్ని వెద్ద లోపాలు లేకపోలేదు కూడా కాని వాటికి ప్రధానంగా బాధ్యులైన వారు ప్రజా ప్రతినిధులమని, ప్రజా నాయకులమని చెప్పుకుంటున్నవారే తప్ప ప్రజా బాహుళ్యం కాదు.

అందుచేతనే మొన్న ఊటీలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ శ్రీ సేన్‌వర్మ మన ప్రజాస్వామ్యాన్ని గురించి అంత నిరాశను, నిరుత్సాహాన్ని వెల్లడించ నక్కరలేదేమో ననిపిస్తున్నది ఏ ప్రజా స్వామ్యం విజయానికైనా అంతిమ బాధ్యత ప్రజలదే

ఎన్నికలు జరిగితే నూటికి 50 వంతుల కంటె తక్కువమంది వోటింగ్ పాల్గొంటున్నందుకు శ్రీ సేన్‌వర్మ విచారం వెలిబుచ్చారు ప్రతి వోటరు నిర్బంధంగా వోట్ చేసే విధంగా చట్టం చేయాలని ఆయన సూచించారు.

కొన్ని సందర్భాలలో నూటికి 50 వంతుల కంటె తక్కువ వోట్లు పోల్ అవుతున్నమాట నిజమే కాని, నూటికి 50 కంటె, 60 కంటె 70 కంటె హెచ్చుగా పోల్ అవుతున్న సందర్భాలుకూడా చాలా వున్నాయి అక్షరాస్యత హెచ్చుగా వున్న పాశ్చాత్య దేశాలతో పోల్చి చూసినప్పుడు మన ఎన్నికలలో పోల్ అవుతున్న వోట్ల శాతాన్ని గురించి మనం సిగ్గుపడనక్కరలేదు మొట్టమొదటిసారిగా 1952 లో జరిగిన జనరల్ ఎన్నికలలో కూడా మన దేశంలో పోల్ అయిన వోట్ల సంఖ్య పాశ్చాత్య దేశాలవారిని ఆశ్చర్య చకితులను చేసింది.

మన ప్రజల రాజకీయ చైతన్యానికి అన్నిటికంటె మంచి ఉదాహరణ కడచినజనరల్ ఎన్నికలలో చూడవచ్చు ఇరువదేళ్లుగా దేశాన్ని పాలించిన కాంగ్రెసును వారు అనేక రాష్ట్రాలలో ఓడించారు ఏ పార్టీ ఎట్టిదో అవగాహన చేసుకుని మరీ తమ వోటు హక్కును వినియోగించుకున్నారు. అధికారంలో వున్న పార్టీ తమకు మేలు చేయలేదని తోచినచోట్ల దాన్ని నిర్దాక్షిణ్యంగా త్రోసివేశారు వారి రాజకీయ పరిజ్ఞానానికి ఇంతకంటె నిదర్శన మక్కరలేదు

అందుచేత, మనదేశంలో వోటింగ్‌ను నిర్బంధం చేయాలన్న ప్రసక్తి అనవసరంగా తోస్తుంది దానివల్ల ప్రయోజనం వుండదని కూడా తోస్తుంది. వోటు చేయడానికి స్వేచ్ఛ వున్నప్పే వోటుచేయకపోవడానికి కూడా స్వేచ్ఛ వుండాలి వోటుచేయకపోవడం కూడా ఒక విధమైన రాజకీయాభిప్రాయం కాదా?

కమ్యూనిస్టు దేశాలలో ఇటువంటి నిర్బంధపు ఓటింగ్ వున్నది. అక్కడ నూటికి 99.9 మంది వోటు చేస్తారు. వోటు చేసిన వారిలో నూటికి 99 9 మంది అధికార అభ్యర్థిని గెలిపిస్తారు ఎన్ని కబుర్లు చెప్పినా, ఇది స్వేచ్ఛాభిప్రాయ ప్రకటనగా ఎవ్వరు నమ్మలేరు అటువంటి వోటింగ్ నియంతృత్వ దేశాలలోనే సాధ్యం వాటిని మనం అనుకరించడం అనవసరం

పోలింగ్‌కు హాజరు కావాలని నిర్బంధించినంత మాత్రాన చాలదు పోలింగ్ బూత్ వద్దకు వోటరు వచ్చినా అతడు వోటుచేయకపోవచ్చు బ్యాలట్ కాగితాన్ని అతడు చాటున చించి వేసినా, ఖాళీ కాగితాన్ని పెట్టెలో వేసినా, ఎవరేమిచేయగలరు? రహస్య భంగం కాకుండా వోటరు తన వోటును పోల్ చేయాలని శాసించడం సాధ్యమా?

అందుచేత, బలవంతపు వోటింగ్ సరియైన పద్ధతిగా మాకు తోచడంలేదు ఎన్నికలకు నిలబడిన అభ్యర్థులలో ఏ వొక్కడు తనకు నచ్చని పరిస్థితిలో తన వోటును ఎవరికి వేయకుండా మానివేసే హక్కు వోటరుకు ప్రజాస్వామ్యంలో వుండతగదా?

అయితే, మన ఎన్నికలు ఆచరణలో అనేకమైన అవినీతి పద్ధతులకు ఆలవాల మవుతున్న మాట నిజమే. ఏ అభ్యర్థి ఇంతకంటె ఎక్కువ ధనం ఎన్నికలలో ఖర్చుచేయరాదన్న నిబంధనను ఎవ్వరు పాటించడంలేదు పరిమితికి ఎన్నోరెట్ల ధనం ఖర్చు అవుతున్నది డబ్బు వెదజల్లి వోటర్లను ప్రలోభ పెట్టడం, వోటర్లు తమ వోటు హక్కును వినియోగించుకొనకుండా అడ్డుపడడం, బెదరించడం వంటి దురాచారాలు జరుగుతున్నాయి. పోలింగ్ బూత్‌ల వద్దకు వోటర్లను వాహనాలలో చేరవేయడం వున్నది. పార్టీలకు కంపెనీల విరాళాల సమస్య ఒకటున్నది ఇది ఇంకా తేలలేదు.

మరొక అక్రమం దొంగ వోట్లకు సంబంధించినది పన్నెండు వేలమంది ఓటర్ల జాబితాలో ఆరేడు వేల దొంగపేర్ల ఉదంతం ఒకటి బయట పడినట్టు శ్రీ సేన్‌వర్మ వెల్లడించారు. ఇలాగే గ్రామంలోని మొత్తం జనాభా కంటె వోటర్ల సంఖ్య ఎక్కువగా వున్న ఉదంతం ఒకటి ఆ మధ్య జరిగింది

ఇట్టివే మరెన్నో అక్రమాలకు, అవకతవకలకు మనదేశంలో ఎన్నికలు అవకాశం కల్పిస్తున్నాయి వీటిని అరికట్టడం మన విధి అన్య దేశాలలో ఇంతకంటె దారుణమైనవి జరుగుతూ వుండవచ్చు కాని, ఆ కారణంగా మనం ఔదాసీన్యం వహించనవసరం లేదు మన ప్రజాస్వామ్యాన్ని పటిష్ఠం చేయడానికి మనం చర్యలు గైకొనాలి ఇందుకు ముఖ్యంగా తోడ్పడవలసిన వారు రాజకీయవాదులు మన ప్రజాస్వామ్యానికి తలవంపులు తెస్తున్నదేదైనా ఈనాడు వుంటే అది రాజకీయవాదుల అవినీతిమయ, స్వార్థపూరిత ప్రవర్తనే. సులభంగా ధనం ఆర్జించడానికి రాజకీయాలను ఒక సాధనంగా చేసుకున్న వారెందరో ఈనాడు రంగంలో వున్నారు పదవులు ప్రజాసేవకోసంకాక స్వీయ సేవకోసం వినియోగపడుతున్నాయి దీన్ని ముందుగా మనం అరికట్టగలగాలి శాసన సభ్యులు పార్టీలు మారడాన్ని అరికట్టడానికి సరియైన చర్యను కూడా ఇంతవరకు మనం రూపొందించుకోలేకపోయాము కాగా, ప్రజల చేత నిర్బంధంగా ఓటు చేయించాలనే విషయమై ఆలోచించడం అప్రస్తుతం కాదా? హాస్యాస్పదం కాదా?

ఉపాధ్యాయులు

మన రెండవ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ వృత్తిచేత ఉపాధ్యాయుడు ఉపాధ్యాయుల, విద్యార్థుల సమస్యలను గురించి లోతుగా ఆలోచించిన వారు. విద్యాభివృద్ధికై తన జీవితాన్ని అంకితం చేసినవారు అందుచేత ఆయన జన్మదినమైన సెప్టెంబర్ 5 వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకొనడం ఎంతైనా సముచితాచారంగా ఇటీవల కొన్నేళ్ళుగా వాడుకలోనికి వచ్చింది.

ఏడాది పొడుగున అనేకానేక సమస్యలతో సతమతమయ్యే జాతి ఆనాడు ఉపాధ్యాయుల సమస్యను గురించి ఆలోచించడానికి తీరికచేసుకుంటుంది ఇది అవసరమే. నేటి బాల బాలికలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే మహత్తర బాధ్యత అందరిపై కంటె హెచ్చుగా ఉపాధ్యాయులపైనే వున్నది ఈ విషయాన్ని ఈనాడు మరొకసారి మనం జ్ఞాపకం చేసుకుంటాము

నిజమే కాని, భావిపౌరులను తీర్చిదిద్దే బాధ్యతను ఉపాధ్యాయునికి అప్పగించడం జరిగింది గాని, ఉపాధ్యాయునిపట్ల తన బాధ్యతను సమాజం సరిగా నిర్వర్తిస్తున్నదా? అతడిని గౌరవిస్తున్నదా? అతనికి రెండుపూటల భుక్తి వుండేట్టుగా హామీ ఇస్తున్నదా?

ఇండియాకు ప్రెసిడెంట్లు అయిన ముగ్గురిలో ఇద్దరు ఉపాధ్యాయ వృత్తినుంచి వచ్చినవారే. ఉపాధ్యాయులకు ఈ ఘనగౌరవ మిచ్చిన ఖ్యాతి మరే దేశానికి లేదేమో.

అయితే, ఈ ఖ్యాతి మన కిచ్చే సంతృప్తి ఏపాటిది? సమాజంలో ఇంచుమించుగా అట్టడుగు వర్గంగా జీవిస్తున్న లక్షలాది ఉపాధ్యాయుల సంగతి ఏమిటి? వారి జీవన పరిస్థితులు ఎటువంటివి? వారు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడానికి వారికి సమాజం ఏ విధంగా తోడ్పడుతున్నది? చాలీ చాలని జీతాలైనా నెలల తరబడి అందని ఉపాధ్యాయుల దీనగాథలను, వేలాది టీచర్ల రిట్రెంచిమెంట్ ఉదంతాలను వింటున్నప్పుడు సెప్టెంబరు 5 వ తేదీకి మన మిచ్చే గౌరవం కేవల మొక లాంఛనం మాత్రమే ననిపించదా?

ప్రపంచ రాజకీయాలు

వియత్నాం సమస్యపై అమెరికా ఎన్నికల ప్రభావం

వియత్నాం యుద్ధం విషయం ఏమైనది? ఇందుకు క్లుప్తంగా జవాబు చెప్పాలంటే, అది జరుగుతుంది. మనం ఇతర ప్రపంచ సమస్యలవల్ల దృష్టిని కేంద్రీకరించడంవల్లను, చెకోస్లొవాకియా, లేదా చికాగోనుంచి వస్తున్న వార్తలవల్ల దృష్టిని కేంద్రీకరిస్తున్నందువల్లను వియత్నాం యుద్ధం గురించి పట్టించుకోనక పోయినంమాత్రాన వియత్నాం యుద్ధం ఆగిపోయినవని భావించడానికి ఏలులేదు. అలాగే చెకోస్లొవాకియా ఉదంతంలో మృతులను గురించి రోజూ వస్తున్న వార్తలకు విశేషప్రాధాన్యమివ్వడం జరుగుతున్నది.

అంటే చెకోస్లొవాకియాలోని మృతుల సంఖ్య స్వల్పమైనదే కాబట్టి దాన్ని నిర్లక్ష్యం చేయాలని దీని అర్థం కాదు.

వియత్నాంలోని యుద్ధాన్ని మాత్రమే మనం మరచిపోలేదు. ఆయుద్ధాన్ని అంతమొందించడానికి పారిస్‌లో జరుగుతున్న చర్చలను కూడా మనం మరచిపోయాము. ఒక విధంగా ఈ చర్చలు మొదటి నుంచి దురదృష్టకరమైన పరిస్థితులలో జరుగుతున్నాయి పారిస్‌లో ఏదో బ్రహ్మాండం బ్రద్దలవుతుందనో, వియత్నాం చర్చలు సఫలమైనవనో, ప్రతిష్టంభన ఏర్పడిందనో వార్తలు వస్తుండడానికి గుమికూడిన విలేకరుల సంఖ్య ఇప్పుడు తగ్గిపోయింది.

ఇటీవల పారిస్‌లో జరిగిన సమ్మేళనాలు పారిస్ చర్చలపట్ల ఆసక్తి తగ్గడానికి కారణమని చెప్పవచ్చు. మొత్తంమీద ఇప్పుడు వియత్నామ్ చర్చలలో ఏమి జరుగుతున్నదీ వార్తలు వస్తుండడానికి ఏ విలేకరికీ కుతూహలం లేదు.

పోతే, అమెరికా రాజకీయరంగంలోని అనిశ్చిత పరిస్థితి తొలగిపోయే వరకు పారిస్ చర్చలు ఇలాగే వుండగలవని భావించబడింది. డెమొక్రాటిక్, రిపబ్లికన్ పార్టీల సదస్సులు పూర్తిఅయి. అధ్యక్షపదవికి ఉభయపక్షాల అభ్యర్థులు తేలేవరకు పారిస్ చర్చలు ఇలాగే వుంటాయని అందరు అనుకున్నదే. కాగా, ఇప్పుడు అమెరికా అధ్యక్షపదవికి పోటీ హ్యూబర్ట్ హంఫ్రీ, రిచర్డు నిక్సన్‌ల మధ్య జరుగనున్న సంగతి అందరికీ తెలిసిందే కాగా. ఇప్పటి సమస్య ఈ చర్యలను ఎడతెగకుండా కొనసాగించడమా? లేక. శాంతియుతమైన ఒప్పందానికి రావడమా?

మరి, వియత్నాం సమస్య శాంతియుత పరిష్కారానికి నిక్సన్‌కంటె హంఫ్రీ సుముఖుడని ఉత్తర వియత్నాం నాయకులు భావిస్తున్నారా?

వైట్‌హౌస్‌లో వుండే పెద్ద మనిషికి కూడా ఒక తీవ్ర సమస్య ఎదురైనది. వియత్నాంలో బాంబుల



విరమణ జరిపితే, దానివల్ల హంఫ్రీ విజయావకాశాలు పెరుగుతాయా? తరుగుతాయా?

తాము ఇప్పటి వరకు అవలంబిస్తున్న వైఖరిలోని మార్పు అవాంఛనీయమని హానోయ్‌కాని, వాషింగ్టన్‌కాని భావిస్తున్నట్టు కనిపించదు వియత్నాంవిషయంలో అమెరికాలోని డెమొక్రాటిక్‌పార్టీ, రిపబ్లికన్ పార్టీలమధ్య ఎలాంటి తేడాలేదని, అందువల్ల వైట్‌హౌస్‌లో హంఫ్రీ తిష్ఠవేసినా, నిక్సన్ పాగా వేసినా తమకు పట్టదని ఉత్తర వియత్నాం ప్రతినిధులు పారిస్ చర్చలో స్పష్టం చేశారు. కాగా, పారిస్ చర్చలు సఫలం కావడానికి తాము ఇంకొదిగి వచ్చేదిలేదని ప్రెసిడెంట్ జాన్సన్ చెప్పడంవల్ల హంఫ్రీ విజయావకాశాలు సన్నగిల్లుతున్నాయి. పోతే, తన తరువాత హంఫ్రీ అమెరికా అధ్యక్షుడుకావడం యిష్టం లేనందువల్లనే జాన్సన్ ఇలా అంటున్నాడని భావించేవారు అమెరికాలో లేకపోలేదు.

పారిస్ చర్చలలో ప్రతిష్టంభన ఏర్పడడానికి ఇతర కారణాలుకూడా లేకపోలేదు గత రెండు మూడు మాసాలుగా చెకోస్లొవాకియాలో జరిగిన సంఘటనలు అమెరికాలోని యుద్ధోన్మాద వర్గాన్ని బలపరచాయి

ఇదంతా పైకిచూస్తానికి బాగానేవుండవచ్చు కాని, వాస్తవం ఇదే అనుకోవడం పొరపాటు. బాహాటంగా ఉత్తరవియత్నాం ఏమి చెప్పినప్పటికీ, అమెరికా అధ్యక్షపదవికి పోటీచేస్తున్న ఇద్దరు అభ్యర్థులలో ఎవరు మెరుగో ఉత్తరవియత్నాం తేల్చుకోలేకపోయిందంటే ఆశ్చర్యకరమే. నిక్సన్ కంటె హంఫ్రీ లిబరల్ భావాలు కలవాడని హానోయ్‌తో సహా అందరు అంగీకరించక తప్పదు. వియత్నాం యుద్ధం శాంతియుతంగా పరిష్కారం కావాలని హంఫ్రీ అంటుండగా, శాంతిపర్చులు జయప్రదం కావడానికి యుద్ధాన్ని విస్తృతం చేయగలనని నిక్సన్ అంటున్నాడు.

అమెరికా ఎంత బలంగా వున్నప్పటికీ, చెకోస్లొవాకియాలోని పరిణామాలవల్ల యూరప్‌లో తన సైన్యాలను పటిష్టం చేయడం అవసరమని అది ఎంతగా భావించినప్పటికీ, వియత్నాంలో యుద్ధాన్ని కొనసాగించే పరిస్థితిలో అది లేదని స్పష్టపడుతున్నది పోతే, చెకోస్లొవాకియా పరిస్థితివల్ల అమెరికా ప్రవర్తన్నయుద్ధాన్ని తీవ్రతరం చేయవలసి వుంటుంది.

ఈ ఊహలు నిజమైతే, ఉభయపక్షాలు కూడా వియత్నాం యుద్ధవిరమణకు మార్గాలను తీవ్రంగానే యోచించగలవని భావించవలసి వుంటుంది.

వియత్నాంలో యుద్ధ విరమణకు అవరోధంగా నిలిచిన సమస్య ఏమిటి? వియత్నాంలో బాంబుల ప్రయోగ విరమణ. హానోయ్ కూడా తగు విధంగా వ్యవహరిస్తుందని హామీలేనంతవరకు తాము బాంబుల ప్రయోగాన్ని విరమించబోనని అమెరికా అంటున్నది. ఉత్తర వియత్నాం సమరసంగానే వ్యవహరిస్తున్నదని, లేకపోతే అది "మూడవ ఎదురుదాడి" కూడా ప్రారంభించి వుండేదని కొందరు పరిశీలకులు అంటున్నారు. విస్తైనిక మంతలానికి మాత్రమే అమెరికా బాంబుల దాడులు పరిమితమైతే హానోయ్ సంతృప్తిపడుతుందని ఒక వార్త వచ్చింది. దాన్ని హానోయ్ ఖండించిందనుకోండి.

మరి, నవంబర్ తర్వాతనైనా—అమెరికా అధ్యక్షపదవి ఎన్నికల తరువాతనైనా—పరిస్థితి చక్కబడుతుందా? లేకపోతే మరింత అధ్వాన్నం కాగలదా?

చెకోస్లొవాకియా - రష్యా సృష్టించిన సరికొత్త సిద్ధాంతం

(నిన్నటి సంచిక తరువాయి)

రష్యా బెదరింపులు చెక్ ప్రజల స్వాతంత్ర్యేచ్ఛను వమ్ము చేయలేక పోవడంతో అసలు విశ్వరూపంతో రష్యా బయటపడింది. రెండవ ప్రపంచ యుద్ధక్రమంలో తర్వాత పరిణామంలో పాత సామ్రాజ్యాలు శిథిలమైపోయినాయని, కమ్యూనిజం పేరుతో కాలూచిన రష్యా—చైనా నియంతలు నవ్య సామ్రాజ్య వాదులు కానున్నారని చరిత్రకారులు ఇరువదేండ్ల క్రిందట చెప్పివున్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతం దాని విస్తరణ ప్రయత్నాలు పరిశీలించితే పైసమీక్ష నిజమేనని తోస్తుంది. చరిత్ర ఒకానొక దశకు చేరేటప్పటికి కమ్యూనిస్టు పార్టీలు ఉద్భవించుతాయని, అవి మానవాభ్యుదయానికి అధికారవారసులని, వాటినాయకత్వాన మొత్తం మానవసమాజం లోకవ్యాపితంగా కమ్యూనిజంలో అంకితమవుతుందని వారు నమ్ముతున్నారు.

కావున, కమ్యూనిస్టులు అధికారానికి వచ్చినదేశాల సహాయంతో లోకవ్యాపితంగా అధికారవిస్తరణ సాగిస్తారు, చైనా చేస్తున్నదే ఎత్తుగడలలో భేదంవున్నా రష్యా చేస్తున్నదీ ఇదే. ఎప్పుడైతే ఇట్టి విస్తరణ కార్యక్రమం ప్రారంభమవుతుందో అది అర్థికంగా,రాజకీయంగా ఆక్రమిత దేశాలపై పెత్తనంవహించి కొత్త పద్ధతులలో పాత సామ్రాజ్యధర్మాలనువరిపిస్తుంది. కాని, ఈ పరిణామంలో యిమిడివున్న అంతర్గత వైరుధ్యాలను ఇవి తప్పించుకోలేవు, అదే జాతీయత, స్వాతంత్ర్య కాంక్ష, మానవునిలో ఈ రెండు కాంక్షలు అజేయమైనవని చరిత్ర చాటి చెప్పింది. ఈ కారణాల ప్రభావంగానే కమ్యూనిస్టు దేశాలయిన రష్యా—చైనాల వివాదం. యుగోస్లావియా, రుమేనియా,నేటి చెకోస్లొవాకియాకు ఈ దుస్థితిని గ్రహించడం కష్టంకాదు.

చెక్‌పై చర్యకు కారణం

రుమేనియా. యుగోస్లావియాలను వదలివేసినట్టు, చెకోస్లొవాకియాను రష్యా వదలలేదు. అల్బేనియా చైనాతోకలిసిపోయింది. రుమేనియా యుగోస్లోవియా స్వతంత్ర దేశాలై పోయినవి. గత పదేండ్లుగా కమ్యూనిస్టు దేశాలలో మొత్తం కమ్యూనిజంలోనే కల్లోల పరిస్థితులు ఏర్పడ్డాయి, చెకోస్లొవాకియా రష్యాకు, హంగరీకి, పోలెండ్‌కు, తూర్పు జర్మనీకి, సరిహద్దు దేశం. అది స్వతంత్ర దేశమైప్రపంచ దేశాలతో సంబంధం కుదుర్చుకొని అభివృద్ధియై ప్రజాస్వామ్య దేశంగా మారిపోతే దాని ప్రభావం సరిహద్దు దేశాలపై పడుతుంది, తుదకు రష్యా పాలకులకే ప్రమాదం కలుగవచ్చు. కావున తమ పట్టు, ప్రతిభ ఈ దేశాలలో రాణించి ప్రపంచ అగ్ర దేశాలలో ఒకటిగా ఉండగలిగితేనే తన విస్తరణ కొనసాగగలన్న తలంపే రష్యన్ నేతలను మరవృష్ట చెకోస్లొవాకియాపైకి మరలించింది. ఈ విషయాన్నే రష్యన్ నాయకులకన్నా స్పష్టంగా అతివాద కమ్యూనిస్టు ప్రముఖుడు కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నగ్నంగా బయట పెయ్యడం గమనార్హం.

శ్రీ జి. సి. కొండయ్య

"సోషలిజాన్ని రక్షించడం రష్యా ధర్మం కావున రష్యా చర్య ప్రశంసనీయం" అన్న నంబూద్రిపాద్‌ను ఒక విలేకరి "ఎవరది నిర్ణయించాలి. ఆ దేశ ప్రజాలా, పరదేశమా" అని ప్రశ్నిస్తే "ఆ దేశ ప్రజలతో నిమిత్తం లేదు. సోషలిస్టు కూటం నిర్ణయించింది, క్లిష్ట సమయాలలో ఇవన్నీ లెక్కకు రావు" అనేశారు. అంటే అర్థం ఏ దేశంలో నైనా ఎవరో నలుగురు మా దేశంలో సోషలిజం స్థాపించడానికి రష్యాయో, చైనాయో సైన్యాలను తరలించమంటే, సైన్యాలు దండయాత్రచేస్తే పవిత్ర ధర్మమవుతుంది. ఎందుకంటే చెకోస్లొవాకియాలో సోవలిజాన్ని సంరక్షించడానికి పరదేశ సైన్యపు ముట్టడి పవిత్ర చర్య అయినప్పుడు అసలు సోవలిజాన్ని స్థాపించడానికి దండయాత్ర మరింత పవిత్ర కార్యమవుతుందికదా! ఇదే నేటి చెకోస్లొవాకియా విషాదాంతంలో యిమిడివున్న రహస్యం. కమ్యూనిస్టుగా త్యాగంచేసి ఫలితం పరమ అన్యాయమని గ్రహించిన అలెగ్జాండర్ డూబ్‌చెక్, ఆయన అనుచరులయిన చెకోస్లొవాకియా కమ్యూనిస్టులను, వారికి అండగా నిలబడిన స్వాతంత్ర్యకాముకులైన ఆ దేశ ప్రజలను రష్యన్ మారణాయుధాలు తాత్కాలికంగా అణచివేయవచ్చునేమో కాని స్వాతంత్ర్య కాంక్షను శాశ్వతంగా నొక్కివేయడం ఎవరి తరం కాదు. మూడు దశాబ్దాలలో చెకోస్లొవాకియా మూడు సార్లు స్వాతంత్ర్యాన్ని కోల్పోయింది. కాని, అప్రతిహతంగా పోరాడి తిరిగి స్వతంత్ర దేశమయింది కావున చెకోస్లొవాకియా దెబ్బ తినవచ్చు నేమోకాని ఎతినేంకాదు. ఈ సందర్భంలో మరొక సత్యాన్ని చిన్నదేశాలు మనసులో వుంచుకొనక తప్పదేమో? నేటి అగ్ర, ఉగ్ర, దౌష్ట్యదేశాల మధ్యన చిన్న దేశాలు ఒంటరిగా స్వేచ్ఛను కాపాడుకొనడం కష్టం కావచ్చు. స్వేచ్ఛగా ఉండదలచుకొంటే అవి తమ భద్రతను కట్టుదిట్టం చేసికొనవలసివుంటుంది.

ప్రధాని ఇందిరతో జయప్రకాశ్ చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5— సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ చిన్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకొని 40 నిమిషాల సేపు చర్చలు జరిపారు.

కాశ్మీర్ గవర్నరు శ్రీ భగవాన్‌సాహాయ్ కూడా శ్రీమతి గాంధిని కలుసుకొని, తమ రాష్ట్రంలో ఎదుర్కొంటున్న సమస్యలను గురించి వివరించారు.

(5 పేజీ తరువాయి)

ఋణాల విషయంకూడా ఆ సమావేశంలో చర్చించారు. ఋణాల చెల్లింపు విషయంలో పునఃపరిశీలన చేయాలని అనేక రాష్ట్రాలు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖను యింతకుముందే కోరాయనికూడా ఆయన చెప్పారు.

ఈ సమస్యను గురించి సర్వప్రణాళిక రూపొందించడం పూర్తిఅయిన తరువాత ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిశీలించవచ్చునని ఆయన చెప్పారు.

ఇరిగేషన్ ప్రాజెక్టులపై చేసేఖర్చు విషయంలో వేటికి ప్రాధాన్యత యివ్వాలనే విషయం కూడా శ్రీ గాడ్గిల్ రాష్ట్ర ప్రణాళిక సంఘంతో చర్చించారు.

దుర్భిక్ష నివారణ కార్యక్రమానికి కేంద్రంచేసే సహాయం విషయం గురించి చెబుతూ, ఇటీవ నివారణ కార్యక్రమానికి యింతకుముందే కేంద్రం రాష్ట్రాలకు కొంతమొత్తం కేటాయించిందని తెలియజేశారు.

ప్రణాళికా సంఘం సలహాదారు శ్రీ డి. డి. సాథేకూడా పత్రికాగోష్ఠిలో పాల్గొన్నారు.

సోవియెట్ ప్రతినిధి వర్గం

వచ్చే 11 వ తేదీన ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5— ఇండియా ప్రభుత్వంతో సంప్రతింపులకు వచ్చే 11 వ తేదీన రష్యన్ ఉప విదేశాంగమంత్రి నికొలాయ్ ఫెడొరెంకో నాయకత్వాన ప్రతినిధి వర్గం ఇక్కడకు వస్తుంది.

మూడు రోజులపాటుజరిగే సంప్రతింపులు వచ్చే 12 వ తేదీన ఇక్కడి ప్రారంభం కాగలవు

ఉభయ దేశాలకు అసక్తిదాయకమైన పెక్కు అంశాలపై సంప్రతింపులు జరగగలవు. చర్చలలో పాల్గొనడానికి మాస్కోలోని ఇండియా రాయబారి శ్రీ కేవల్‌సింగ్ రెండవ తేదీన ఇక్కడకు వస్తారు.

మార్షల్ అర్జున్‌సింగ్

నేడే అమెరికా పయనం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5— భారత వైమానిక దళాధికారి మార్షల్ అర్జున్‌సింగ్ ఆ దేశాల ప్రభుత్వాల ఆహ్వానంపై అమెరికా, కెనడా దేశాలు సందర్శించబోతున్నారు.

ఆయన ఢిల్లీ నుంచి రేపు బయలుదేరి వెళుతున్నారు. పారిస్ బోర్లో ఏర్పాటు చేసిన విమాన ప్రదర్శనను హాజరయ్యేందుకుగాను ఆయన ఇంగ్లండ్‌కూడావెళతారు

సులభమైన రిఫ్రిజిరేషన్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5— ఆహార పదార్థాలను చెడిపోకుండా నిల్వచేసుకొనడానికి కొత్త పద్ధతి అమలులోకి రానున్నది. దాని ప్రకారం చాకగా, సులభంగా పండ్లు వగైరాలను నిల్వచేసుకొనవచ్చును.

సోవియెట్ యూనియన్‌లోని ఈ పరన్‌లోగల పారిశ్రామిక పరిశోధనా సంస్థ ప్లియోసిలిం అను కొత్త సాధనాన్ని రూపొందించింది. అది రిఫ్రిజిరేటర్లకు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుంది.

ఈ కొత్తరకం స్వచ్ఛందమైన సిలిం ఆక్సిజన్‌ను లోనికి రానీయదు. కార్బన్ డయాక్సైడ్‌ను మాత్రంగ్రహిస్తుంది. చేపలు,మాంసం, పండ్లువంటి పదార్థాలను చెడిపోకుండా నిల్వ చేసికొనవచ్చు.

ఈ కొత్త పరికరం మన్నికతో మాత్రమే కాక, సులభంగా వాడుకొనడానికి కూడా యోగ్యమైనది. నీరు, నూనెలు, ద్రావకాలకు అది దెబ్బతినదు కూడా.

ఇది గృహిణులకు, ఆహార పరిశ్రమలకు వరప్రసాదం వంటిది మాత్రమే కాక, శిబిరవాసులకు, వినోదయాత్రికులకు కూడా అత్యంత ఉపయోగకరమైనది.

నిర్మాత శ్రీ రాజేంద్రప్రసాద్‌కు గాయాలు

హైదరాబాద్ వద్ద కారు ప్రమాదంలో

హైదరాబాద్, సెప్టెంబరు 5— జగపతి పిక్చర్స్ నిర్మాత శ్రీ రాజేంద్రప్రసాద్‌కు రెండవ తేదీన హైదరాబాద్ - మహబూబ్‌నగర్ రోడ్డుమీద జంతు సంరక్షణ పార్కుకు రెండుమైళ్ళలో కారు చెట్టుకు గుద్దుకొనగా తీవ్రమైన గాయాలు తగిలాయి.

కారును ఆయనే నడుపుతున్నారు. కారులో వున్న మేకప్‌మాన్ శ్రీ చౌదరికి కూడా గాయాలు తగిలాయి. డ్రయివరు పెనుక కూర్చుని వున్నాడు.

తమ సంస్థ కొత్త చిత్రం "అదృష్టవంతులు" షూటింగుకు సంబంధించి పరిశీలన చేసి తిరిగి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగినది.

శ్రీ రాజేంద్రప్రసాద్ ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన తొడఎముకకు, కాళ్ళకు బాగా దెబ్బలుతగిలినట్టు తెలుస్తున్నది

మైసూరులోని ఆంధ్ర ప్రాంతాలు

మైసూరు శాసనమండలిలో ప్రస్తావన

బెంగుళూరు, సెప్టెంబర్ 5— మైసూరులోని కొన్నిప్రాంతాలు తమవని కోరడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లెక్కలు సేకరించుతున్నదన్న పత్రికా వార్తలు అధికారిక్యా ప్రభుత్వానికి అందలేదని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ నిన్న రాష్ట్ర శాసనమండలిలో తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్, మద్రాసు రాష్ట్రాలలో ఉన్న కన్నడ ప్రాంతాలు రాబట్టడానికి అటువంటి చర్యలు తీసుకోవాలన్న ప్రతిపాదన ప్రభుత్వం ముందు ఉన్నదా? అని అడిగిన ప్రశ్నకు సమాధానం ముఖ్యమంత్రి ఆ విషయం గురించి సరియైన సమయంలో పరిశీలిస్తామని చెప్పారు.

ఉథాంట్‌తో శ్రీ సంజీవరెడ్డి భేటీ

లోకసభ స్పీకర్ గౌరవార్థం శ్రీ పార్థసారథి విందు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5— లోకసభ స్పీకర్ శ్రీ ఎన్. సంజీవరెడ్డి సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌ను నిన్న కలుసుకున్నారు.

లోకసభ స్పీకరేతోపాటు సమితిలో ఇండియా తాత్కాలం ప్రతినిధి శ్రీ జి. పార్థసారథి కూడా వున్నారు

పెరూలో అంతర్ పార్లమెంటరీ యూనియన్ సమావేశంలో పాల్గొనడానికి శ్రీ సంజీవరెడ్డి వెళుతున్నారు.

శ్రీ సంజీవరెడ్డి గౌరవార్థం శ్రీ జి. పార్థసారథి విందుచేశారు. ఓడుకు సమితి దౌత్య ప్రతినిధులు పెక్కుమంది హాజరయ్యారు

ఇద్దరు మిజో యువకుల అరెస్టు

ఇంఫాల్, సెప్టెంబరు 5— ఇక్కడి న్యూటౌన్ వద్ద జవానుపై కాల్పులు జరిపిన అనంతరం నిన్న రాత్రి ఇద్దరు మిజో యువకులను అరెస్టుచేశారు

మిజో యువకులు పోలీసుపై ముందుగా పిస్టల్‌తో కాల్పి పారిపోయారు. అయితే, వారికి గాయాలు తగలలేదు. వెంటనే పోలీసు జవాను ఆ యువకుని వెం

19 వ తేదీన సమ్మెకు ఉద్యోగుల నిర్ణయం

పునఃపరిశీలించాలని శ్రీ చావన్ విజ్ఞప్తి

లేబర్ కమిషన్ సిఫారసులను తాము పరిగణనకు తీసుకోగలమని హామీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4—

తమ కోర్కెల సాధన నిమిత్తం 19 వ తేదీన 24 గంటలపాటు సమ్మె చేయాలన్న తమ నిర్ణయాన్ని పునః పరిశీలించవలసిందిగా కేంద్ర ప్రభుత్వోద్యోగులకు హోంమంత్రి శ్రీ చావన్ నేడు విజ్ఞప్తి చేశారు

ఉద్యోగుల ప్రతినిధులతో చర్చలు జరపడానికి ప్రభుత్వం సంసిద్ధంగా వున్నదని శ్రీ చావన్ ప్రకటించారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె విషయమై హోంమంత్రి శ్రీ చావన్ ఈ కింది ప్రకటన చేశారు.

ఈ నెల 19 వ తేదీన 24 గంటలపాటు సమ్మె చేయాలని కేంద్ర ప్రభుత్వోద్యోగులు నిర్ణయించుకొనడం మిక్కిలి శోచనీయమని శ్రీ చావన్ పేర్కొన్నారు.

ఉద్యోగులు మొత్తం ఎని కోర్కెల జాబితాను ప్రకటించారని, వాటిలో రెండింటి పైననే వారు ముఖ్యంగా దృష్టిని కేంద్రీకరించారని ఆయన అన్నారు. అవసరాల ప్రాతిపదికపై జీతం పుండాలన్నది ఒక కోర్కె కాగా, మూలవేతనంలో కరవు భత్యం విలీనం చేయాలన్నది రెండవ కోర్కె అని ఆయన వివరించారు.

మూలవేతనంలో కరవు భత్యం విలీనం విషయమై మొదటగా ప్రస్తావించి, దానిని పరిశ్రమించడానికి అవకాశ మున్నదని శ్రీ చావన్ చెప్పారు. ప్రభుత్వోద్యోగుల వేతనం, అలవెన్సులకు సంబంధించిన సమస్యను మధ్యవర్తిత్వానికి నివేదించడానికి అవకాశం వున్నదని, మూలవేతనంలో కరవు భత్యం విలీనం సమస్యను అవసరమైతే మధ్యవర్తిత్వానికి నివేదించ వచ్చునని హోం మంత్రి చెప్పారు.

అవసరాల ప్రాతిపదికపై కనీసపు వేతనం వుండాలన్న విషయం పెక్కుచిక్కులతో కూడుకొనివున్నట్టు ఆయన అన్నారు. ఆర్థిక సాంఘిక, సమస్యలు అందులో మిళితమై వున్నవని అన్నారు.

అవసర ప్రాతిపదికపై కనీస వేతనం ప్రభుత్వానికి అమోదయోగ్యమైనది కాదని ఆయన చెప్పారు.

ఇందుకు సంబంధించి 1957లో భారతీయ కార్మిక మహాసభ కొన్ని విజ్ఞప్తులను ఏర్పరచి చేసినదని. పెక్కు సందర్భాలలో ఈ సిఫారసులను అమలుచేయడంలో కొన్నిచిక్కులుఏర్పడగలవనిఅప్పుడే గుర్తించడం జరిగిందని ఆయన చెప్పారు. రెండవ వేతన నిర్ణాయక సంఘం కూడా ఈ అంశాన్ని పరిశీలించి, జాతీయ ఆదాయం కంటే, వనివారి కనీస వేతనం హెచ్చుగా వుండరాదని అభిప్రాయపడ్డారని శ్రీ చావన్ పేర్కొన్నారు.

ఈ విషయంలో లేబర్ కమిషన్ చేసే ఎట్టి సిఫారసులనైనా ప్రభుత్వం పరిగణనకు తీసుకొనగలదని హోం మంత్రి హామీ ఇచ్చారు.

ఉత్తర రైల్వే ఉద్యోగులచే సమ్మె నోటీసు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4— ఉత్తర రైల్వే కేంద్రకార్యాలయంలో పనిచేస్తున్న సుమారు అయిదు వేల మంది ఉద్యోగులు 19 వ తేదీన సమ్మె చేయనున్నట్టు తెలుపుతూ ఒక నోటీసును జనరల్-మేనేజరుకు అందజేశారు. సమ్మె నోటీసు అందజేయడానికి ముందుగా వారు ప్రదర్శనలు జరిపారు

సెంట్రల్ సెక్రటేరియట్ ఉద్యోగులు

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య అడిగినదానుసారం 19 న జరిగే సమ్మెలో, అసిస్టెంట్లు కూడా పాల్గొనాలని నిన్న ఇక్కడ జరిగిన సెంట్రల్ సెక్రటేరియట్ అసిస్టెంట్ సంఘం కార్యవర్గ సమావేశంలో నిర్ణయించారు.

ఆరు వేల మంది సెంట్రల్ సెక్రటేరియట్ అసిస్టెంట్లు, 25 లక్షల మంది సహోద్యోగులకు మద్దతుగా సమ్మెలో పాల్గొనగలరని తరువాత ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

తంతి, తపాలా శాఖ మజ్దూర్ యూనియన్

తమ కోర్కెల సాధన నిమిత్తం 19 వ తేదీన 24 గంటలపాటు సమ్మె చేయగలమని తెలుపుతూ తంతి, తపాలా శాఖ మజ్దూర్ యూనియన్ నిన్న నోటీసు అందజేసింది.

కోయినా నగర్‌లో స్వల్పంగా భూకంపన

బొంబాయి, సెప్టెంబర్ 4— నేటి ఉదయం 7.30 గంటలలో అంతమైన గత 24 గంటల కాలంలో కోయినా ప్రాంతంలో అయిదుసార్లు స్వల్పంగా భూమి కంపించినట్టు ఇక్కడ పోలీస్ ఇన్‌స్పెక్టర్-జనరల్ ఆఫీసుకు అందిన వార్తలు తెలుపుతున్నవి.

ఈ అయిదు ప్రకంపనలలో నాలుగు కోయినానగర్‌లో సంభవించగా, అయిదవది పటన్ టౌన్‌లో సంభవించింది.

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వం సమస్య

ప్రధాని ఇందిరా గాంధీతో శ్రీ డి. పి. మిశ్రా చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4— మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా నేడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్‌లతో విడివిడిగా చర్చలు జరిపారు.

రాష్ట్ర కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీకి శ్రీ శ్యామ్‌చరణ్ శుక్లా స్థానంలో కొత్త నాయకుని ఎన్నుకోవాలన్న నిర్ణయం దృష్ట్యా ఉత్పన్నమైన తాజా పరిణామాలను గురించి వారు చర్చించినట్టు తెలుస్తున్నది.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప రేపు ఇక్కడకు రానున్నారు.

ఏడవ తేదీన భోపాల్ వెళ్ళి పార్టీ నాయకత్వం సమస్యపై సభ్యుల అభిప్రాయాలను తెలుసుకోవలసిందిగా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీని శ్రీ నిజలింగప్ప కోరారు.

పార్టీలో తను మెజారిటీ ఐదపరుస్తున్నట్టు చెప్పుకుంటున్న శ్రీ శుక్లా రేపు ఇక్కడకు వస్తున్నారు.

శ్రీ శుక్లా స్థానంలో ఎన్నికకాగిలరను కుంటున్న రాజా నరేశ్ చంద్రసింగ్ నేటి రాత్రి లేదా రేపు శ్రీ మిశ్రాతో చర్చలు జరపవచ్చు.

తనను ఏకగ్రీవంగా ఎన్నుకొన్న పక్షంలో పార్టీ నాయకత్వాన్ని చేపట్టడానికి తాను సిద్ధంగా వున్నట్టు రాజా నరేశ్ చంద్రసింగ్ తన మిత్రులతో చెప్పినట్టు తెలుస్తున్నది.

ఇది ఇలా వుండగా, నిన్న ఇక్కడకు వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ గోవింద నారాయణ్‌సింగ్ భోపాల్ బయలుదేరేముందు పత్రికలవారితో మాట్లాడుతూ, తమ ప్రభుత్వం అధికారంలో వుండగలదని తాను గట్టిగా విశ్వసిస్తున్నట్టు చెప్పారు.

నాలుగవ ప్రణాళికలో ప్రభుత్వ రంగానికి పెట్టుబడి తగ్గుదల

— ప్లానింగ్ కమిషన్ ఉపసంఘం సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4—

నాలుగవ ప్రణాళికా కాలంలో ప్రభుత్వరంగం పెట్టుబడులు తగ్గగలవని ప్లానింగ్ కమిషన్ ఏర్పాటుచేసిన అంతర్-మంత్రిత్వ శాఖల అధ్యయన బృందం సూచించింది.

నాలుగవ ప్రణాళికలో కేంద్ర, రాష్ట్రాల పెట్టుబడి రు. 12,800 కోట్ల మేరకుమాత్రమే వుండగలదని ఇటీవల ప్లానింగ్ కమిషన్‌కు సమర్పించిన వివేదికలో అధ్యయనబృందం అంచనా వేసింది. మొదటగా రూపొందించిన ప్రణాళిక ముసాయిదాలో ఈ పెట్టుబడి మొత్తం రు. 16 వేల కోట్లకు వుండగలదని అంచనా వేయబడింది.

ప్రభుత్వ రంగానికి పెట్టుబడులు మరింతగా తగ్గగల అవకాశమున్నట్టు ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రతినిధి వివరించినట్టు తెలుస్తున్నది.

ప్రభుత్వరంగంలో పెట్టుబడి రు. 16 వేలకు అదనంగా, ప్రయివేట్ పెట్టుబడి రు. 7,750 కోట్లు వుండగలదని, దీనితో మొత్తం ప్రణాళిక పెట్టుబడి రు. 23750 కోట్లు వుండగలదని ప్రణాళిక ముసాయిదాలో అంచనా వేశారు.

నాలుగవ ప్రణాళికా కాలంలో ప్రయివేటు రంగం పెట్టుబడి తొలి అంచనాలకు తగ్గకపోయినప్పటికీ, అధ్యయన బృందం సమర్పించిన వివేదిక ప్రాతిపదిక ప్రకారం కొత్త చతుర్థ ప్రణాళిక పెట్టుబడి రు 20 వేల కోట్ల నుంచి రు. 21 వేల కోట్ల మధ్య వుండగలదని తెలుస్తున్నది.

పి. ఎల్. 480 ఆహార ధాన్యాల దిగుమతుల నుంచి లభ్యమయ్యే వనరులు తక్కువగా వుండడమే, ప్రభుత్వ రంగంలో పెట్టుబడి తగ్గడానికి ముఖ్య కారణంగా తెలుస్తున్నది. అందువల్ల అట్టి దిగుమతులను 1970-71 లోగా పూర్తిగా నిలిపివేయబడేవరకు, సాధ్యమైనంతగా తగ్గించాలని ప్రభుత్వం ఇదివరకే నిర్ణయించింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు తమ జీతాలను కరవుభత్యాన్ని హెచ్చించాలని కోరడం నిరంతరం కొనసాగుతున్న దృష్ట్యా, ప్రణాళికేతర వ్యయంలో కొంత హెచ్చింపు అనివార్యంగా కనిపిస్తున్నది.

దాదాపు పెక్కు రాష్ట్రాలు భూమి శిస్తును పూర్తిగా రద్దుచేయడమో, లేదా పాక్షికంగా రద్దుచేయడమో చేశాయి. ప్లానింగ్ కమిషన్ సంకల్పించిన విధంగా, వ్యవసాయ అదాయంపై పన్ను విధించే విషయంలో రాష్ట్రాలు ఎక్కువగా అనాసక్తి చూపించడం లేదు.

వచ్చే కొద్ది వారాలలో, బహుశా అయిదవ ఫైనాన్స్ కమిషన్ కాలక్రమిక నివేదిక ప్రభుత్వానికి సమర్పించబడిన తరువాత ప్లానింగ్ కమిషన్ దతుర్థ ప్రణాళిక స్వరూపం విషయమై నిర్దిష్టమైన అభిప్రాయం గైకొనవచ్చు.

న్యూఢిల్లీ సెప్టెంబర్ 4— ఇండియాలో వాణిజ్య, ఆర్థిక సంభాషణలు జరపడానికి దక్షిణ కొరియా నుంచి ఉన్నతాధికార ఆర్థిక ప్రతినిధివర్గం ఒకటి నేటితో సమాప్తమైనది.

"ప్రాథమిక విద్యపట్ల ప్రత్యేకశ్రద్ధ అవసరం"

మున్సిపాలిటీలకు రాష్ట్రపతి సూచన

ఉదకమండలం, సెప్టెంబర్ 4—

దేశంలోని మునిసిపాలిటీలు ప్రాథమిక విద్యపట్ల ఎక్కువ శ్రద్ధ గైకొనాలని రాష్ట్రపతి డాక్టర్ జాకిర్‌హుస్సేన్ నేడు సూచించారు.

ఉదకమండలం మునిసిపల్ కౌన్సిల్ వారి పౌరసన్మానానికి సమాధానం చెబుతూ ప్రాథమిక పాఠశాలలను నడపడంలో మునిసిపాలిటీలకు ఎక్కువ బాధ్యత కలదని, మున్సిపాలిటీలు కనీసం నది ప్రాథమిక పాఠశాలలను నడపాలని ఆయన సూచించారు.

పాఠశాలలను ఇంగ్లండ్, జర్మనీలలో మునిసిపాలిటీలు నడుపుతున్న పద్ధతులలో నిర్వహించాలని ఆయన సూచించారు.

ఉపాధ్యాయవృత్తి ప్రాధాన్యతను రాష్ట్రపతి నొక్కిచెబుతూ, ఉపాధ్యాయ వృత్తి కంటె ప్రధానమైనది మరొకటి లేదని ఆయన అన్నారు.

రాష్ట్రపతి డాక్టర్ జాకిర్‌హుస్సేన్ మద్రాసు గవర్నర్ సర్దార్ ఉజ్జల్‌సింగ్ ప్రభృతులతో కలసి ఇక్కడకు వచ్చారు.

వియత్నాం సమస్యకు పరిష్కార మార్గం

హానోయ్‌పై విమాన దాడి విరమణ అవసరమని క్వాన్‌ట్వో పునరుద్ఘాటన

పారిస్, సెప్టెంబర్ 4— ఉత్తర వియత్నాంపై విమానదాడులను విరమిస్తే, వియత్నాం సమస్య శాంతియుత పరిష్కారానికి మార్గం సుగమం కాగలదని హానోయ్ ప్రతినిధివర్గం నాయకుడు క్వాన్ ట్వో నేడు చెప్పాడు.

వియత్నాం సమస్యపై ఇక్కడ జరుగుతున్న 20 వ సమావేశంలో "ఉత్తర వియత్నాంపై విమానదాడులను నిలిపివేస్తూ ఏమి జరుగుతుందో?" స్పష్టంగా చెప్పవలసిందిగా అవెరెల్ హారిమన్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా క్వాన్‌ట్వో పై విధంగా చెప్పాడు.

వియత్నాం ప్రజల ప్రాథమిక హక్కులను గౌరవించే ప్రాతిపదికపై శాంతియుత పరిష్కారం కనుగొనాలని ఆయనఅన్నాడు.

ఉత్తర వియత్నాంపై విమాన దాడులను, తదితర యుద్ధ చర్యలను విరమిస్తే వియత్నాం సమస్య రాజకీయ పరిష్కారానికి అవకాశం వుండగలదని ప్రధాని పామ్‌వాన్ డాంగ్ చేసిన ప్రవచనాన్ని క్వాన్ ట్వో ఉటంకించారు.

విమాన దాడుల విరమణ సరియైన పరిష్కారానికి మార్గాన్ని సుగమం చేసగలదని ఆయన స్పష్టంచేశారు.

హెక్టేర్‌కు 262-989 మెట్రిక్ టన్నుల చెరకు పంట

పశ్చిమ గోదావరి జిల్లా రైతుల రాష్ట్ర బహుమతి లభ్యం

హైదరాబాద్, సెప్టెంబర్ 4— పంచదార చెరకు ఉత్పత్తికి సంబంధించిన పోటీలలో రాష్ట్ర బహుమతి పశ్చిమ గోదావరి జిల్లా తణుకు తాలూకా పైడివర్రు వాస్తవ్యులు శ్రీ జి. ఎస్. రామారావుకు లభించినట్టు వ్యవసాయశాఖ డైరెక్టర్ నేడు ప్రకటించారు.

1967-68 కాలంలో హెక్టేరుకు 262-989 మెట్రిక్ టన్నుల చెరకును శ్రీ రామారావు పండించారు.

ఒక ప్రత్యేక ఉత్సవంలో శ్రీ జి. ఎస్. రామారావుకు వేయి రూపాయల రాష్ట్ర బహుమతి ప్రదానం చేయబడుతుంది.

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఋణం సేకరణ పూర్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 4— 1969 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణం సేకరణ నేటితో పూర్తి అయినట్టు రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలియజేసింది.

పదిరాష్ట్రాల అభివృద్ధి ఋణ సేకరణ పూర్తి

నేడు మహారాష్ట్ర, మద్రాస్, ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల అభివృద్ధి ఋణాల సేకరణ పూర్తిఅయింది. దీనితో మొత్తం 15 రాష్ట్రాలలో పదింటిలో ఋణ సేకరణ పూర్తయినది.

బీహార్, కేరళ, మధ్యప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్‌ల ఋణసేకరణ ఇంకా పూర్తి కాలేదు.

దేశంలో 1968 జనవరిలో 2640 లక్షల రూపాయల విలువగల ఇనుపతీగ ఉత్పత్తి జరగగా, ఫిబ్రవరిలో అది 2850 లక్షల విలువగల మొత్తానికి పెరిగినట్టు ఇండియా గనుల సంస్థ అంచనాలలో వెల్లడైంది.

"కాంతిలాల్‌తో మురార్జీ సంబంధాలు త్రెంచుకోవాలి"

శ్రీ ఎం. ఆర్. మసానీ సూచన

రాజకోట, సెప్టెంబర్ 4—పార్లమెంటులో తనపై వచ్చిన విమర్శల దృష్ట్యా ఉప ప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ తన బంధువు శ్రీ కాంతిలాల్ దేశాయ్‌తో సంబంధాలను తెగత్రెంపులు చేసుకొనాలని స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ ఎం. ఆర్. మసానీ నేడిక్కడ చెప్పాడు.

అనుచిత ఇక్కడ ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, శ్రీ కాంతిలాల్ దేశాయ్ తన తండ్రితో నివసిస్తూ, ఆయన అధికార కార్యకలాపాలలో అనుచిత జోక్యంతో వార్తమెంటలో తీవ్ర ఆరోపణలు జరిగినవని, ఇది మంచి సంప్రదాయం కాదని అన్నారు.

అయితే, శ్రీదేశాయిని విమర్శించడంలో తాను కమ్యూనిస్టులలో చేరబోనని శ్రీ మసానీ చెప్పాడు

ఉపప్రధానిపై ఈ ఉద్యమాన్ని ప్రారంభించడానికి "కిచెన్ క్యాబినెట్"చె దర్శకత్వం అని శ్రీ మసానీ ఆరోపించాడు.

తాను మొత్తం కాంగ్రెసు ప్రభుత్వమే అవినీతి ప్రభుత్వమని భావిస్తున్నానని, అందువల్ల మొత్తం ప్రభుత్వం రాజీనామా చేయాలని కోరుతున్నానని స్వతంత్రవార్తా సంస్థకు అన్నాడు

ఇటీవల చెక్ పరిణామాలపై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అవలంబించిన వైఖరి వల్ల ఆమె సోవియట్ యూనియన్ "కీలు బొమ్మ" అని రుజువైనట్టు శ్రీ మసానీ విమర్శించాడు.

రాష్ట్ర ప్రణాళికకు కేంద్రం సహాయం

అక్టోబరు నాటికి స్పష్టం కావచ్చునని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుని వెల్లడి

బెంగుళూరు, సెప్టెంబర్ 5—

రాష్ట్ర ప్రణాళికకు కేంద్రం చేసే మొత్తం సహాయం వివరాల విషయం ఈ సంవత్సరం అక్టోబరునాటికి మరింత స్పష్టం అవుతుందని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ డి. ఆర్ గాడ్గిల్ నేడిక్కడ తెలియజేశారు

ఆర్థిక కమిషన్ తాత్కాలిక నివేదిక అప్పటికి అందుతుందని భావిస్తున్నట్టు ఆయన చెప్పాడు.

నేడిక్కడ పత్రికావిలేకరులతో మాట్లాడుతూ ఆయన పై విషయం తెలియజేశారు.

అందుమూలంగా రాష్ట్రాలు తమ ప్రణాళికా లక్ష్యాలను ఎక్కువగా నిర్ణయించకోకుండా ఉండడానికివీలుకలుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వంచేసే సహాయం గురించి ముసాయిదా ప్రణాళికలో ప్రణాళికాసంఘం యింతకుముందే సూచించిందని కూడా ఆయన చెప్పాడు.

శ్రీ గాడ్గిల్ నేటి ఉదయం యిక్కడ రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రణాళికా సంఘం సభ్యులతో ఈ విషయాలను గురించి చర్చించారు. కేంద్రం సహాయాన్ని రాష్ట్రాలకు ఏ పద్ధతిలో సంపకం చేయాలి అనే విషయం సెప్టెంబరు పదమూడవ తేదీన జాతీయ అభివృద్ధి మండలి సమావేశం ఢిల్లీలో జరిగినప్పుడు నిర్ణయించబడవచ్చునని శ్రీ గాడ్గిల్ చెప్పారు.

రాష్ట్రాలు కేంద్రానికి చెల్లించవలసిన

(మిగతా 2 వ పేజీలో)

రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితి

పరిశీలనకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు

హైదరాబాద్, సెప్టెంబర్ 4— రాష్ట్రంలో ఏర్పడిన దుర్భిక్ష పరిస్థితిని గురించి రాష్ట్ర మంత్రి వర్గం నేటి సాయంత్రం సమావేశమై చర్చించింది.

దుర్భిక్షం సమస్యను అత్యవసర ప్రాతిపదికపై పరిష్కరించడానికి ముఖ్యమంత్రి, వ్యవసాయమంత్రి, రెవిన్యూ మంత్రులతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు.

(1 వ పేజీ తరువాయి)

లపై పెద్ద మొత్తాలలో వెచ్చించడం కూడా ఒక ముఖ్య కారణంగా ఆ నోట్‌లో వివరించారు.

ఇందునిమిత్తం 1966-67 కాలంలో రు 180 కోట్లు, 1967-68 లో రు 175 కోట్లను వెచ్చించడం జరిగింది.

ఇటీవల కొద్దిపంపత్సరాలుగా ఎరువులు, క్రిమిసంహారక మందులు, ముడిసామాగ్రి దిగుమతి చేసుకొనడం కూడా ప్రాజెక్టేతర వ్యయం హెచ్చడానికి దోహదం చేసినట్టు వివరించారు.

1966-67 లోను, 1967-68 లోను వీటికి పాలీనా సగటున 3500 లక్షల డాలర్ల మేరకు విదేశ మారక ద్రవ్యాన్ని కేటాయించారు.

జాకిర్ హుస్సేన్‌కు ఈజిప్ట్ ఆహ్వానం

గాంధీజీ స్మారక ఉపన్యాసాల నిమిత్తం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5—గాంధీజీపై ఉపన్యాసం యివ్వడానికి ఆహ్వానించాలని ఈజిప్ట్‌లో ఏర్పడిన గాంధి శతజయంతి ఉత్సవ సంఘం నిర్ణయించింది.

కయిరోలోని ముఖ్యమైన వీధికి లేదా కూడలి ప్రాంతానికి గాంధి పేరు పెట్టాలని కూడా కమిటీ నిర్ణయించింది. విద్యార్థులలో ఆసక్తిని పెంపొందించడానికి గాంధీజీ రచనలను సిలబస్‌లో చేర్చాలని కూడా నిర్ణయించింది.

సుప్రీం సోవియట్ చైర్మన్ ఇండియా సందర్శన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5 —ఇండియా సందర్శనకు సుప్రీం సోవియట్ చైర్మన్ ఇవాన్ స్పెరిడానోవో సమ్మతించినట్టు టాస్ వార్త సంస్థ ప్రకటించింది.

బయాఫ్రాలో కీలక నగరం పతనం

అబాలోని మొత్తం జనాభా ఖాళీచేసి వలసపోయినట్టు వార్త

లాగోస్, సెప్టెంబరు 5—

బయాఫ్రా చేతులలో వున్న పెద్ద నగరమైన అబా పతనమైనట్టు ఫెడరల్ సైనిక దళాల కార్యాలయం నిన్న ధృవపరచింది

"నైజీరియా పతాకం సగర్వంగా నిన్న ఉదయం పది గంటలకు అబా నగరంపై ఎగురుతున్నది" అని నైజీరియా ప్రభుత్వ ప్రకటన తెలియజేసింది.

బయాఫ్రా ముఖ్య పట్టణం ఎనుగు పతనమయిన అనంతరం అబా ప్రధాన పరిపాలనా కేంద్రంగా మారింది.

ఈనగరంలో మొత్తం 1,31,000 జనాభా వున్నట్టు అంచనా, అయితే నైజీరియా దాడి ప్రారంభం కావడంతోనే మొత్తం జనాభా నగరాన్ని విడిచిపెట్టి వెళ్ళిపోయినట్టు తెలుస్తుంది.

బయాఫ్రా చేతులలో వున్న రెండు విమానాశ్రయాలపై కూడా నైజీరియా ఫెడరల్ దళాలు దాడిని ప్రారంభించాయి.

నైజీరియా విమానాల దాడిలో 40 మంది పౌరులు మరణించినట్టు బయాఫ్రా ప్రకటించింది.

అభ్యసించిన విద్యకు అనువైన ఉద్యోగాలు

విద్యార్థులకు విద్యాసంస్థలు రోడ్పడాలని కేంద్ర మంత్రి శ్రీ త్రిగుణసేన్ సూచన

కోరాపుట్, (ఒరిస్సా) సెప్టెంబర్ 5—

తాము నేర్చుకొన్న తరహా విద్యకు అనుగుణమైన ఉద్యోగాన్ని పొందడానికి వీలుగా విద్యార్థులకు విద్యాసంస్థలు సహాయం చేయాలని విద్యామంత్రి డాక్టర్ త్రిగుణసేన్ నేడిక్కడ సూచించారు.

ఇక్కడి డి. ఎ. వి. కాలేజీకి ఆయన నేడు ప్రారంభోత్సవం చేశారు. వివిధ రకాల పరిజ్ఞానాన్ని విద్యార్థులకు బోధించడంతోపాటు, విద్యార్థులను సమాజంలో ఉన్నత స్థితులుగా కూడా విద్యాసంస్థలు తీర్చిదిద్దాలని కేంద్ర మంత్రి ఉద్బోధించారు.

విద్యార్థులకు ఉద్యోగాల కల్పనని మిత్తం ప్రస్తుతమున్న యంత్రాంగం సహకారంలో ఒక పథకాన్ని రూపొందించాలని ఆయన సూచించారు.

గత 21 ఏళ్ళ కాలంలో ఉన్నత విద్య విస్తృతం చేయబడినదని, అయితే ఆశించిన మేరకు అభివృద్ధిని సాధించడం జరగలేదని ప్రజలు ఎంతో భావిస్తున్నారని డాక్టర్ త్రిగుణసేన్ అన్నారు. సాంఘిక, ఆర్థికాభివృద్ధికి ప్రధాన సాధనంగా విద్య వినియోగపడడం లేదని కూడా ప్రజలు అభిప్రాయపడుతున్నట్టు ఆయన చెప్పారు.

తమ విద్యార్థులకు అవసరమైన విద్యను విద్యా సంస్థలు ఇవ్వజాలకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని ఆయన వివరించారు.

వివిధ రంగాలలో విద్యార్థులున్న ప్రతిభా విశేషాలను రాణింపచేయాలంటే వారి ప్రతిభకు తగిన అవకాశాన్ని లభ్యం చేయాలని మంత్రి డాక్టర్ త్రిగుణసేన్ కోరారు.

"టీచర్ల స్థితిగతులను మెరుగుపరచాలి"

బరంపురం (ఒరిస్సా), సెప్టెంబర్ 5— దేశంలో టీచర్ల సాంఘిక, ఆర్థిక స్థాయిని మెరుగుపరచవలసిన అవశ్యకతను కేంద్ర మంత్రి డాక్టర్ త్రిగుణసేన్ నేడు నొక్కి చెప్పారు.

ఇక్కడ "టీచర్స్‌డే" సందర్భంగా ఒక సభలో ప్రసంగిస్తూ టీచర్ల స్థితిగతులను మెరుగుపరచడానికి ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు.

ఆర్థిక సంబంధమైన చిక్కుల వల్ల, ఎడ్యుకేషన కమిషన్ చేసిన సిఫారసుల మేరకు టీచర్ల జీతాలను హెచ్చించడం సాధ్యం కాలేదని, అయితే వంజాబ్, హరియానా రాష్ట్రాల మాత్రం అమలు జరిపాయని మంత్రి డాక్టర్ త్రిగుణసేన్ తెలియజేశారు.

పాకిస్తాన్, ఇరాన్, టర్కీల వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5— పాకిస్తాన్, ఇరాన్, టర్కీ, దేశాల వాణిజ్య ఒప్పందం నేడిక్కడ సంతకాలు జరిగాయి

గవర్నమెంట్ డాక్టర్ల ప్రయివేట్ ప్రాక్టీసు నిషేధం

రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబర్ 5—ప్రభుత్వ గవర్నమెంట్ డాక్టర్ల ప్రయివేట్ ప్రాక్టీసును నవంబర్ ఒకటవ తేదీ నుంచి నిషేధించాలని రాష్ట్ర మంత్రివర్గం నిన్న తైకొన్న నిర్ణయాన్ని "ఆంధ్రజ్యోతి" నిన్న ప్రచురించింది. దానికి సంబంధించిన మరికొన్ని వివరాలను ఈ దిగువపొందుపరుస్తున్నాము,

ఎడిటర్.

ఈ క్రింది రేట్లప్రకారం అలవెన్సులు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

మొదటి తరగతి అధికారుల తమ మూలవేతనంలో 50 శాతాన్ని అలవెన్సుగా పొందుతారు. అయితే గరిష్ఠ అలవెన్సు నెలకు రు. 500 లకు మాత్రమే పరిమితమై వుంటుంది.

అసిస్టెంట్ సర్జన్లకు మూలవేతనంలో 33 శాతం అలవెన్సుగా లభిస్తుంది. నెలకు గరిష్ఠ అలవెన్సు రు. 250 లకు మాత్రమే పరిమితమైవుంటుంది.

ఆనరరి మెడికల్ ప్రాక్టీషనర్ల పద్ధతి పూర్తిగా రద్దుచేయబడుతుంది.

నగరంలోని అన్ని పెద్ద ఆసుపత్రులలో డబ్బు చెల్లించి చికిత్స పొందే క్లినిక్‌సను ప్రభుత్వం ప్రారంభిస్తుంది అంతేకాకుండా అనుబంధ ఆసుపత్రులలో కూడా ఈ ఏర్పాటు చేస్తారు.

స్పెషలిస్టులు ఈ క్లినిక్‌కు ఇన్‌చార్జి లుగా వుంటారు.

ప్రయివేట్ ప్రాక్టీసు అలవెన్సు చెల్లింపు వల్ల ప్రభుత్వానికి రు. 60 లక్షలు అదనపు వ్యయం కాగలదని అంచనా. అయితే ఈ మొత్తాన్ని "పేయింగ్ క్లినిక్స్" ద్వారా భర్తీచేయాలని ప్రభుత్వం ఆశిస్తున్నది.

హైదరాబాద్‌లో తీవ్ర దుర్భిక్షం

(1 వ పేజీ తరువాయి)

ప్రభుత్వ అంచనాలు సరియైనవికావని అయన చెప్పారు. ప్రభుత్వం ప్రకటించిన సహాయ కార్యక్రమం చాలా తక్కువగా వున్నదని ఆయన చెప్పాడు.

ప్రభుత్వ లెక్కల ప్రకారమే వేరుశనగ, తదితర వాణిజ్య పంటలు 80 వేల ఎకరాలలో వున్నట్టు వెల్లడైనవని శ్రీ సత్యనారాయణ అన్నారు.

పరి లక్షఎకరాలలోను, జొన్న 150 వేల ఎకరాలు వున్నదని, అట్లా, రాగి 20 వేల ఎకరాలలో వేశారని ఆయన చెప్పాడు.

దుర్భిక్షం నివారణ కార్యక్రమాలకు కేటాయించబడిన నిధులను అధికారులుదుర్వినియోగం చేయకుండా చూడాలని ఆయన ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

కొంతమంది అనధికారులు రాజకీయ ప్రయోజనాలకోసం నిధులను దుర్వినియోగం చేసే ప్రమాదం కలదని ఆయన చెప్పారు.

హైదరాబాద్ జిల్లా వాణిజ్య పంటలకు, కూరగాయ తోటలకు ప్రసిద్ధి చెందినదని శ్రీ సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ జిల్లాలో నూటికి 80 వంతుల మంది వ్యవసాయంపై ఆధారపడివున్నారని ఆయన పేర్కొన్నారు.

పంటలువండివిపణిలో గ్రామీణజనాభా ఇతర ప్రాంతాల నుంచి వచ్చే సరఫరాలపై ఆధారపడవలసి వుంటుందని శ్రీ సత్యనారాయణ చెప్పారు.

ప్రయివేట్ వ్యాపారులు లాభాలు పొందకుండా అరికట్టాలని ఆయన కోరారు.

తాలూకా స్థాయిలో అధికారుల, అనధికారులతో సంఘాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

మరిన్ని చౌక దుకాణాలను తెరవాలని, బ్లాక్ మార్కెటింగ్ జరగకుండా చూడాలని శ్రీ సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ జిల్లాలో 401 చౌక దుకాణాలు

ప్రతి గ్రామంలోను ఒక పంచాయతీ పొన్నున హైదరాబాద్ జిల్లాలో 401 చౌక దుకాణాలను తెరిచారు.

గ్రామ స్థాయిలో ఆహార ధాన్యాల పంపకానికి ముందుగా తెలియజేస్తారు.

గ్రామ స్థాయిలో ఈ చౌక దుకాణాల సమర్థ నిర్వహణకు గ్రామోద్యోగి సర్పంచ్ లకు బాధ్యతలను అప్పగిస్తారు.

రాజకోట వద్ద ఇద్దరు బాలికల మృతి

విషాహారం వలన

రాజకోట, సెప్టెంబర్ 5— జునాగఢ్ జిల్లాలోని జెటవాడ్ హరిజన కాలనీకి చెందిన ఇద్దరు బాలికలు విషాహారం భుజించడం వలన మరణించారని

చెక్ విదేశాంగ మంత్రికి త్వరలో ఉద్వాసన?

మాస్కోకు కోపకారణమైన విధానాలను అనుసరించాడని ఆరోపణ

రెడ్ స్క్వేర్‌లో నిరసన ప్రదర్శన

ప్రాగ్, సెప్టెంబర్ 5—

మాస్కోకు ఆగ్రహకారణమైన విధానాలను అనుసరించిన ఫలితంగా చెకొస్లొవాకియా విదేశాంగ మంత్రికి ఉద్వాసన జరిగే సూచనలు కానవస్తున్నాయి.

చెకొస్లొవాకియాలో ఆర్థిక సంస్కరణల కార్యక్రమ సారథిగా పేరు పొందిన ఉప ప్రధాని ఒరసెక్ రాజీనామాను నిన్న ప్రెసిడెంట్ స్వొబోడా ఆమోదించారు. పశ్చిమ రాజ్యాలతో కూడ వాణిజ్యం జరపాలని పశ్చిమ రాజ్యాల ఆర్థిక సహాయాన్ని స్వీకరించాలని సెక్ సూచించారు. రష్యాపై ఆధారపడే విధానాలకు స్వస్తి చెప్పాలని ఆయన వాదించారు.

చెక్ విదేశాంగ మంత్రి జిరి హజెక్‌ను విప్లవ వ్యతిరేక శక్తుల సహచారిగా సోవియెట్ పత్రిక "ఇజ్వెస్తియా" ఆరోపించింది. పశ్చిమరాజ్యాలతో పన్నిహిత సంబంధాలను అభివృద్ధిపరచుకొనాలని హజెక్ ప్రయత్నించినట్లు ఆ పత్రిక ఆరోపించింది.

యుగోస్లావియా, రుమేనియాల సహాయాన్ని ఆయన అర్థించడం మాస్కోకు కోపకారణమైంది.

"ఇజ్వెస్తియా" చెకొస్లొవాకియా ప్రణాళికాశాఖ మంత్రిని, కంట్రోల్స్ మంత్రిని కూడ విమర్శించింది. అయితే వీరు పిన్న బెల్‌గ్రేడ్ నుంచి ప్రాగ్ వచ్చారు. విదేశాంగమంత్రి మాత్రం స్విట్జర్లాండ్‌లోనే వున్నారు.

చెకొస్లొవాకియాలో రష్యన్ సైన్యాలు

చెకొస్లొవాకియాలో రష్యన్ సైన్యాలు కొన్ని సంవత్సరాలపాటు, లేక దశాబ్దాలపాటు వుండవచ్చునని కమ్యూనిస్టుపార్టీ వర్గాలవారు భావిస్తున్నారు..

దశలవారిగా సైన్యాల ఉపసంహరణ జరగగలదని మాస్కో ఒప్పందం అనంతరం ప్రకటించారు.

రష్యన్, వార్సాసంధి రాజ్యాల దాడి సందర్భంలో చెకొస్లొవాకియా సైన్యం డూబ్‌చెక్ నాయకత్వానికి విధేయతతో వున్నదని, రహస్య రేడియో కేంద్రాలను నెలకొల్పడానికి సహాయపడిందని తెలుస్తున్నది.

బ్రాటిస్లావా రేడియో కేంద్రంనుంచి, పెటెకా వార్తాసంస్థ కార్యాలయంనుంచి రష్యన్ సైన్యాలను ఉపసంహరించారు

పశ్చిమ జర్మనీ సరిహద్దువైపుకు రష్యన్ సైనిక దళాలు తరలిస్తున్నట్టు తెలుస్తున్నది.

పత్రికా స్వాతంత్ర్యం: ప్రెసిడెంట్ టిటో సందేశం

పత్రికలు, టెలివిజన్ వంటి సాధనాలు అభ్యుదయం కోసం కృషి చేయాలని, విద్వేషం రెచ్చగొట్టడానికి, దుర్మార్గమణను సమర్థించడానికి తోడ్పడరాదని యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటో అంతర్జాతీయ సమాచార పదస్సుకు పంపిన సందేశంలో పేర్కొన్నారు.

రుమేనియాపై సోవియెట్ దాడి ప్రమాదం

రుమేనియాపై రష్యా దాడి చేయగల ప్రమాదం వున్నదని పశ్చిమదేశాలు చేస్తున్న ప్రచారాన్ని సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక "ప్రావ్దా" నిన్న విమర్శించింది.

రుమేనియా సరిహద్దులో రష్యన్ సైన్యాల సమీకరణ" జరుగుతున్నదంటూ వచ్చిన వార్తలను "ప్రావ్దా" అవహేళన చేసింది.

రుమేనియా వార్సాసంధిలో భాగస్వామిగా వున్నదని, పశ్చిమ జర్మన్ ఛాన్సలర్ ప్రకటనతో రుమేనియా ప్రజలకు ఎట్టి సంబంధం లేదని ఆ పత్రికలో గ్రిబచోవ్ వ్యాఖ్యానించారు. పశ్చిమ రాజ్యాల శిబిరంలోకి రుమేనియా తిరిగి రావచ్చునని పశ్చిమ జర్మన్ ఛాన్సలర్ పేర్కొన్నట్టు ఆ పత్రిక వ్యాఖ్యాత ఆరోపించారు.

రుమేనియా పశ్చిమ రాజ్యాల శిబిరంలో చేరడం మాస్కోకు ఎన్నడూ అంగీకార యోగ్యం కాదని మ్మాలం ఆ రచయిత హెచ్చరించారు.

యుగోస్లావియాను కూడా ఆయన విమర్శించారు.

మాస్కోలో నిరసన ప్రదర్శన

మాస్కోలో చెకొస్లొవాకియా అనుకూల ప్రదర్శనను రష్యా రహస్య పోలీసు శాఖ అధికారులు చెదరగొట్టినట్టు వియన్నా వార్తా పత్రిక క్రొనెంజెటుంగ్ నిన్న ప్రకటించింది.

మాస్కో రెడ్ స్క్వేర్‌లో ఈ ప్రదర్శన జరిగినట్టు పత్రిక పేర్కొన్నది.

పోలీసు కార్లలో పౌరదుస్తులలో వున్న రష్యన్ పోలీసులు ప్రదర్శకులను తీసుకెళ్ళారని ఆ పత్రిక వెల్లడించింది.

క్రెమ్లిన్ గోడవద్ద కొన్ని బానర్స్‌ను రష్యన్ కవయిత్రి నటవియా గొర్బనెస్కాయా, మరి కొందరు మేధావులు పెట్టినట్లు తమకు వార్త అందినదని ఆ పత్రిక ప్రకటించింది.

"చెకొస్లొవాకియానుంచి వైదొలగండి" అని ఆ బానర్స్‌పై వ్రాసివున్నది.

తమ బానర్లను పెట్టడంతోనే రహస్య పోలీసుశాఖనిబ్బంది తటస్థపడ్డారని సోవియెట్ యూనియన్ శత్రువులంటూ తమను వింధించారని ఆమె ఆ పత్రికకు అందజేసిన వార్తలో వివరించడం జరిగింది. ప్రదర్శకులలో ఒకరి పళ్ళు వూడిపోయేటట్టు పోలీసులు కొట్టారని, మరొకరికి పెక్కుగాయాలు తగిలాయని ఆమె వెల్లడించింది.

తాను తన మూడేళ్ళ కుమారునితో అక్కడ వున్నానని, తనను ఇతరులతో పాటు తీసుకెళ్ళడానికి పోలీసులు ముందుగా సందేహించారని, అయితే తడవత తనను కూడా కారులో తీసుకెళ్ళారని ఆమె వెల్లడించింది.

చెఱకు అభివృద్ధి ప్రయత్నాలు

అభివృద్ధి మండలి సూచనలు

లక్నో, సెప్టెంబరు 5 — చెఱకు అభివృద్ధికి ఫ్యాక్టరీ ప్రాంతాధిపతిపై ప్రయత్నాలు చేయాలని నిన్న ఇక్కడ సమావేశమైన చెఱకు అభివృద్ధి మండలి సూచించింది.

ఫ్యాక్టరీ చుట్టుపట్ల ప్రాంతాన్ని చెఱకు అభివృద్ధి చేయడానికి ఏరియుంచిన బ్లాకులలో తగిన మైనర్ ఇరిగేషన్ సౌకర్యాలు కలిగించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఎంచదారమిల్లు యజమానులు సమన్వయ కృషి చేయాలని కూడా మండలి సూచించింది. దాపులులేని చోట్ల వర్షపు నీటిని నిలవజేయడానికి తగిన ఏర్పాటులను రూపొందించాలని కూడా సూచించింది.

ఫ్యాక్టరీ చుట్టుపట్ల ప్రాంతాన్ని చెరకు ప్రాంతంగా అభివృద్ధి చేయాలన్న భావాన్ని మండలి సూత్రప్రాయంగా అంగీకరించింది. అయితే పరిమితులు నిర్ణయించే టప్పుడు మొండి విధానం అనుసరించక, ఆ రాష్ట్ర నిర్దిష్ట పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయించాలని సూచించింది.



ఇండియాలో ఆస్ట్రేలియా హైకమిషనర్ సర్ ఆర్థర్ టాంగే నాగార్జునసాగర్‌ను సందర్శించినప్పటి చిత్రం

ఇజ్రాయెల్ గస్తీ దళంపై దాడి

ఈజిప్ట్ చర్యను ఖండించాలని భద్రతా సంఘానికి టెల్ అవీవ్ అభ్యర్థన

కాల్పుల విరమణ రేఖ పొడవునా సైనిక సమీకరణ జరగాలని సిరియా అధ్యక్షుని సూచన

న్యూయార్క్, సెప్టెంబరు 5—

సూయెజ్ మండలం ప్రాంతంలో ఇజ్రాయెల్ గస్తీదళంపై ఈజిప్ట్ జరిపిన దాడిని ఖండించవలసిందని భద్రతా సంఘాన్ని ఇజ్రాయిల్ నిన్న కోరింది.

ఈ సంఘటనతో తమ కెట్టి సంబంధం లేదని ఈజిప్ట్ స్పష్టపరచింది. ఈ జిప్ట్ దాడిలో ఇద్దరు ఇజ్రాయెల్ సైనికులు మరణించారని, మరొకరిని అపహరించడం జరిగిందని ఇజ్రాయెల్ ఆరోపించింది.

"ముందు రానున్న ప్రమాదానికి" ఇది సూచనగా ఇజ్రాయెల్ ఆరోపించింది.

అందుచేత భద్రతా సంఘం వెంటనే సమర్థమైన చర్యలు గైకొనాలని ఇజ్రాయెల్ కోరింది.

భద్రతా సంఘ సమావేశం గురువారం మధ్యాహ్నానికి వాయిదా పడింది.

సోవియెట్ రష్యా ఇజ్రాయెల్‌ను దురాక్రమణ దేశంగా తిరిగి ప్రచారం చేస్తున్నదని, ప్రపంచ విరసనకు గురైన తన విధానాలనుంచి ప్రజల దృష్టిని మళ్ళించడానికి మాస్కో ఈ ఎత్తుగడను అనుసరిస్తున్నదని ఇజ్రాయెల్ సమితి కార్యదర్శికి వ్రాసిన లేఖలో పేర్కొనడం జరిగింది.

టెల్ అవీవ్‌లో ప్రేలుడు సంఘటనలు

నిన్న మధ్యాహ్నం మధ్య టెల్ అవీవ్ బస్సు స్టాండ్‌లో మూడు ప్రేలుడు సంఘటనలు సంభవించాయి.

ఈ సంఘటనలలో పెక్కుమంది గాయపడినట్టు తెలుస్తుంది.

ప్రేలుడు జరిగిన మూడు గంటలకు అరబ్బులు నివసించే ప్రాంతాలపై కొన్ని వందలమంది యూదులు దాడి జరిపారు.

స్థానిక అరబ్‌లను పోలీసులు తమ రక్షణలోకి తీసుకొన్నారు. అయితే ప్రదర్శకులు పోలీసులతో ఘర్షణ పడ్డారు

జోర్డాన్, ఇజ్రాయెల్ దళాల మధ్య కాల్పులు

జోర్డాన్ — ఇజ్రాయెల్ దళాలమధ్య నిన్న తిరిగి కాల్పులు జరిగాయి.

జోర్డాన్ దళాలు తేలికరకం ఆయుధాలతో ముందుగా కాల్పులు జరిపినట్టు ఇజ్రాయెల్ ఆరోపించింది. ఇజ్రాయెల్ దళాలు ఎదురు కాల్పులు జరిపారు.

కాల్పులు 50 నిమిషాలపేపు జరిగాయి.

సిరియా-ఇజ్రాయెల్ దళాలమధ్య కూడా నిన్న రాత్రి కాల్పులు జరిగాయి.

సిరియా-ఇజ్రాయెల్ కాల్పుల విరమణ రేఖ ప్రాంతంలో రెండురోజులలో మూడు పర్యాయాలు కాల్పులు జరిగాయి.

మొన్న సోమవారంనాడు ఇద్దరు సిరియా సైనికులు మరణించారు, ఇజ్రాయెల్‌దళాలు ముందుగా కాల్పులు జరిపినట్టు సిరియా ఆరోపించింది.

అరబ్-ఇజ్రాయెల్ కాల్పుల విరమణ రేఖ పొడవున సైనిక దళాలను సమీకరించాలని సిరియా ప్రెసిడెంట్ నూరుద్దీన్ అటాసి నిన్న అరబ్ దేశాలకు విజ్ఞప్తి చేశారు.

జోర్డాన్ నది తూర్పుతీరంపై ఇజ్రాయెల్ దాడి జరిగే ప్రమాదం దృష్ట్యా ఈ చర్య అవసరమని ఆయనవది అరబ్ దేశాల న్యాయవాదుల మహాసభలో ప్రసంగిస్తూ అన్నారు.

ఇజ్రాయెల్ "యుద్ధ నేరాలను" విరసించడానికి ఏర్పాటుచేసిన మహాసభకు దాదాపు వెయ్యిమంది అరబ్ న్యాయవాదులు హాజరయ్యారు.

ముగ్గురు ఇజ్రాయెల్ పౌరుల మృతి

కడచిన సంవత్సరం జూన్ యుద్ధానికి పూర్వం వుంచిన మందుగని ప్రేలిన ఫలితంగా ఇజ్రాయెల్‌కు చెందిన సరిహద్దుదళం లోని ముగ్గురు రైతు సైనికులు మరణించారు.

ఈ ప్రేలుడు అనంతరం సిరియా దళాలు ఇజ్రాయెల్ సైనిక స్థావరాలపై కాల్పులు జరిపారు. ప్రేలుడు ఇజ్రాయెల్ ఆక్రమణలో వున్న సిరియా గోలన్ శిఖరాల ప్రాంతంలో సంభవించింది.

మహారాష్ట్రలో వ్యవసాయ విద్యాలయం

ఏర్పాటు పట్ల విద్యార్థి నాయకుని విమర్శ

నాగపూరు, సెప్టెంబరు 5— రాహూరీ వద్ద వ్యవసాయ కళాశాలను ఏర్పాటు చేయాలన్న నిర్ణయం. యోగ్యతనుబట్టిగాక, పూర్తిగా రాజకీయ కారణాలతోనే నిర్ణయించారని యిప్పుడు సామాన్యుడు కూడా స్పష్టంగా చూడగలుగుతున్నాడని అఖిల భారత విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ జోగీంద్రసింగ్ దయాల్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఆయన నిన్న చేసిన పత్రికా ప్రకటనలో విశ్వవిద్యాలయం ఏర్పాటు విషయంలో విదర్భ ప్రాంతంలో జరిగిన ఆందోళన విషయం ప్రస్తావించి ఆ ప్రాంతంలోని రెండు ముఖ్య కేంద్రాలను తాను సందర్శించానని, కాంగ్రెస్‌తో సహా వివిధ రాజకీయపార్టీల పార్లమెంటు సభ్యులతోను, శాసనసభ్యులతోను, జిల్లా పరిషత్ అధ్యక్షులతోను, ఇతర ప్రముఖులతోను తాను చర్చలు జరిపానని అనుసరతెలియజేసి, ఆ ప్రాంతం అభివృద్ధి చేయడంలో మహారాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్ష విధానంపట్ల ప్రజలలో తీవ్ర అసంతృప్తి ఉన్నట్టు తనకు నమ్మకం కలిగిందని ఆ ప్రకటనలో వివరించారు.

ఆ ప్రాంత అభివృద్ధికి అనేక పరిశ్రమలు మొదలైనవని పెడతామని ప్రభుత్వం చేసిన వాగ్దానాలు నెరవేర్చబడలేదని ఆయన తెలియజేశారు.

సెంట్రల్ ఆస్ట్రేలియాలో కారుచిచ్చు

డార్విన్, ఆస్ట్రేలియా, సెప్టెంబర్ 5— సెంట్రల్ ఆస్ట్రేలియాలో పచ్చిక మైదానాలలో నిన్న నిప్పు అంటుకొని వేలాది చదరపు మైళ్ళ మేరకు దగ్ధమైనది.

పచ్చికబయళ్ళు తగలబడుతుండగా దట్టమైన కారుచీకటులపుతో కూడిన పొగ పది వేల అడుగుల ఎత్తుకు లేచింది. 50 వేల చదరపు మైళ్ళ ప్రాంతానికి ఈ పొగ విస్తరించింది.

పచ్చిక బయళ్ళలోవున్న పశువులు, గుర్రాలు ప్రాణాలతో బయటపడినాయి. అగ్నిమాపకదళాలువచ్చి, మంటలను అదుపులోకి తేవడానికి యత్నించారు. అయితే గాలి ఉధృతంగా వున్నందున సాధ్యం కాలేదు.

మహారాష్ట్ర ప్రభుత్వం ఆపీలీతి నిరోధకశాఖ అధికారులు క్రిందటి వారంలో ముగ్గురు పోలీసు ఉద్యోగులను లంచం పడుతుండగా పట్టివేసినట్టు బొంబాయివార్త.

ఇండో-పాక్ సంబంధాలు

ప్రెసిడెంట్ జాన్సన్‌తో ప్రధాని ఇందిరా గాంధి చర్చించే సూచన

వాషింగ్టన్, సెప్టెంబర్ 5— ప్రెసిడెంట్ జాన్సన్‌తో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి వచ్చే నెలలో అమెరికా సందర్శన సందర్భంలో వియత్నాం, ఇండో-పాక్ సంబంధాలు, తూర్పు యూరప్ వ్యవహారాలను గురించి సంప్రతింపులు జరపవచ్చునని తెలుస్తున్నది.

ప్రధాని పదవిని స్వీకరించిన తరువాత శ్రీమతి ఇందిరాగాంధి అమెరికా సందర్శించడం ఇది రెండవ పర్యాయం.

సమితి జనరల్ అసెంబ్లీలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వచ్చేనెల 12వ తేదీన ప్రసంగిస్తారు. తరువాత అమె వాషింగ్టన్ వెళతారు.

లోకసభ స్పీకరు శ్రీ సంజీవరెడ్డి చర్చలు

లోకసభ స్పీకర్ శ్రీ ఎన్. సంజీవరెడ్డి అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్‌ను కలుసుకొని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సందర్శన కార్యక్రమం ఏర్పాట్లను గురించి చర్చించారు.

శ్రీ సంజీవరెడ్డి పెరు లోని లిమాలో జరిగే అంతర్ పార్లమెంటరీ యూనియన్ సమావేశానికి వెడుతూ ఇక్కడకు వచ్చారు. అమెరికా ఉప విదేశాంగ మంత్రి లూనీబాబిల్ శ్రీ సంజీవరెడ్డి గౌరవార్థం విందు చేశారు.

పెక్కు లాటిన్ అమెరికన్ దేశాల పర్యటనకు ప్రధాని ఇందిరాగాంధి ఈ నెలాఖరకు ఢిల్లీ నుంచి బయలుదేరుతారు.

కాశ్మీర్‌లో కళాశాల విద్యార్థుల అల్లర్లు

పోలీసులచే బాష్పవాయువు ప్రయోగం

శ్రీనగర్, సెప్టెంబరు 5— ఊరేగింపు జరపడానికి ప్రయత్నించిన ఎస్.పి. కళాశాల విద్యార్థులగుంపును చెదరగొట్టడానికి నిన్న పోలీసులు ఇక్కడ బాష్పవాయువు ప్రయోగించారు.

లాఠీధారి జరపలేనని, ఏ విద్యార్థి గాయపడలేదని పోలీస్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ పీర్ గులామ్ హస్సాన్ షా తెలియజేశారు.

దౌర్జన్య చర్యలకు పూనుకున్న విద్యార్థులు రాళ్ళు విసరడంమూలంగా డి.ఎస్.పి. ముగ్గురు పోలీసు జవాన్లు గాయపడినట్టు ఆయన తెలియజేశారు.

దొంగతనం, హత్య కేసులలో నిందితులైన ఇస్లామియా కళాశాల విద్యార్థులకు సానుభూతిగా లీఫ్ జుడీషియల్ మెజిస్ట్రేటు కోర్టు వద్దకు ఊరేగింపు జరిపేందుకు ఈ విద్యార్థులు ప్రయత్నించారు.

ఊరేగింపు జరపకుండా చెదరిపొమ్మని విద్యార్థులను కోరినప్పటికి, వారు చెదరిపోకుండా రాళ్ళ వర్షం కురిపించడానికి పూనుకున్నారని, అందుపై వారిని చెదరగొట్టడానికి బాష్పవాయువు ప్రయోగించవలసివచ్చిందని పోలీసు వర్గాలు తెలియజేశాయి.

కళాశాల ప్రక్కన ఉన్న శ్రీనగర్ కళాశాలకు ప్రవేశించడానికి ఆ విద్యార్థులు ప్రయత్నించారని, మరి ఒక ప్రభుత్వ భవనానికి నిప్పు పెట్టడానికి ప్రయత్నించినట్టు కూడా ఆ వర్గాలు తెలియజేశాయి.

ఈ అల్లర్ల మూలంగా ఎస్.పి. కళాశాలను నిరవధికంగా మూసివేశారు. ఆ సంఘటనలపై విచారణ జరపమని ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

పరిస్థితి ప్రస్తుతం అదుపులో ఉన్నట్టు పోలీసు వర్గాలు తెలియజేశాయి.

వచ్చే నెలలో శివకుమార్‌లాల్ పదవీ విరమణ

హైదరాబాద్, సెప్టెంబరు 5 — పోలీసు ఇన్‌స్పెక్టర్-జనరల్ శ్రీ శివకుమార్‌లాల్ పదవి నుంచి అక్టోబరు అయిదవతేదీ విరమించబోతున్నారు.

ఎడిషనల్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ త్రి ఐ. జి. పి. గా ఆరోజు ఎడిపీ స్వీకరించే చేస్తారు.

తేళ్లు, పాములు, చెదలకు పుట్టలై పడిపోతున్న పాకలు

కృష్ణాజిల్లాలో కొన్ని పాఠశాలల దుస్థితి: విద్యాశాఖాధికారి పరిశీలిస్తున్నట్టు వార్త

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) బందరు, సెప్టెంబర్ 5—

కృష్ణాజిల్లాలో పరిషత్తు, సమితులు, ప్రయివేటు సంస్థల ఆధ్వర్యాన నిర్వహిస్తున్న కొన్ని పాఠశాలల తాటియాకు పాకలు కూలి పోయినట్టు తెలియవచ్చినది.

కొన్ని స్కూళ్లలో తేళ్లు, పాములు కూడా కనబడుతున్నట్టు, మరి కొన్ని చోట్ల చెదల పుట్టలు వేస్తున్నట్టు ఇక్కడకు వార్తలు అందాయి.

మరి కొన్ని పాకలు పడిపోవడానికి సిద్ధంగా వున్నాయి. సాలీడుగూడులు వెలుస్తున్నాయి.

పిల్లలకు ప్రమాదాలు కూడా జరుగవచ్చునని భయభ్రాంతులవుతున్న కొందరు విద్యార్థుల సంరక్షకులు విద్యాశాఖాధికారి దృష్టికి ఈ విషయాలను తెచ్చారు.

పది మందికూడా కూర్చోవడానికి చోటు చాలని చిన్నగదులలో 40-50 మంది పిల్లలను కూర్చోపెడుతున్నారట.

ఉపాధ్యాయుల కొరతవల్ల 50 మంది విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు చదువు చెప్పే పాఠశాలలు జిల్లాలో చాల వున్నట్టు తెలుస్తున్నది.

ఆటస్థలం, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు లేని హైస్కూళ్ళ సంఖ్య కృష్ణాజిల్లాలో అధికంగా వున్నది.

నెలసరి జీతాలు చాలా కాలంనుంచి అందని ఉపాధ్యాయులు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

సెక్షన్లు పెరిగినా ఉపాధ్యాయుల సంఖ్య పెరగకపోవడం వల్ల జిల్లాలోని అనేక పాఠశాలలలో ఇంతవరకు పాఠాలను ప్రారంభించని స్కూళ్ళుకూడా వున్నాయని ఇక్కడకు అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎస్. వెంకటస్వామి జిల్లాలోని పాఠశాల పరిస్థితిని పరిశీలించి నివేదికను త్వరలోనే పంపగలరని తెలుస్తున్నది.

సే ఉత్తర్వు రద్దు

బందరు, సెప్టెంబరు 5— స్థానికరోడ్డు మార్జినులోవున్న పెట్టె దుకాణాలకు, ఆక్రమణలకు విధించిన మునిసిపల్ రుసుమును వసూలుచేయడం నిలుపుదల చేయవలసిందిగా ప్రభుత్వం జారీచేసిన స్టే ఉత్తర్వును రద్దుచేసినట్టు పురపాలక సంఘం కార్యాలయానికి ప్రభుత్వం తెలియచేసినది.

పుష్కరాలకు నిధి

బందరు, సెప్టెంబరు 5— వచ్చేనెలలో విజయవాడలో జరుగనున్న కృష్ణాపుష్కరాల సందర్భంగా యాత్రికుల సౌకర్యార్థం కావలసిన వసతుల ఏర్పాటుకు బందరు పురపాలకసంఘం ప్రభుత్వఅనుమతితో వెయ్యి రూపాయల విరాళాన్ని మంజూరుచేసినది.

రైల్వే అధికారికి విజ్ఞప్తి

బందరు, సెప్టెంబరు 5 — విజయవాడ రేజీగుంట ప్యాసెంజరు రైలును విజయవాడ నుంచి కాక బందరు నుంచి బయలుదేరేటట్టు చేయడానికి, బందరుకు తపాలా బస్సు ద్వారా పంపే ఏర్పాటు చేయవలసినదిగానూ రైల్వే జనరల్ మేనేజరుకు స్థానిక ప్రయాణికుల సంఘం చేసి పంపిన తీర్మానాన్ని పురపాలక సంఘం కూడా ఆమోదించి పంపినది.

డాక్టరు రాజారావు వరంతి

బందరు, సెప్టెంబరు 5— సుప్రసిద్ధ రంగస్థల నటుడు, సినిమా, నాటక, దర్శక ప్రయోక్త కీర్తిశేషులు డాక్టరు జి. రాజారావు అయిదవ వర్ధంత్యుత్సవం ఇక్కడి జిల్లా కాంగ్రెసు భవనంలో శ్రీ పి. వి. నారాయణరాజు అధ్యక్షతన ఎనిమిదవ తేదీ సాయంత్రం బందరు కళాకారుల సంఘం ఆధ్వర్యాన జరుగుతుందని కార్యదర్శి శ్రీ విన్నకోట వెంకటేశ్వరరావు తెలియజేశారు.

వి. కనకదుర్గ నాట్యం

బందరు, సెప్టెంబరు 5— ఇక్కడి హిందుకాలేజీ ఆడిటోరియంలో ఏడవ తేదీ సాయంత్రం 6.30 గంటలకు శ్రీ సరస్వతీ కళాసమితి ఆధ్వర్యాన "భరత నాట్య కళా భూషణ" శ్రీమతి వి. కనకదుర్గ భరత నాట్య ప్రదర్శనలు జరుగుతాయి.

విజిలెన్స్ శాఖ సిబ్బందిపై లారీ డ్రయివర్ అత్యాచారం

బియ్యం దొంగరవాణా నిరోధానికి యత్నించిన సందర్భంలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 5— అనంతపూర్ జిల్లాలో మైసూర్ సరిహద్దు వద్ద దొంగతనంగా బియ్యం తీసుకువెడుతున్న ఒక వ్యక్తి విజిలెన్స్ అధికారుల పైగా లారీ నడుపుతోయిన ఉదంతం ఒకటి తెలియవచ్చింది.

ఇక్కడకు అందిన అధికారవార్తలను బట్టి మైసూరుకు బియ్యం దొంగతనంగా చేరవేస్తున్న లారీని పట్టుకోవడానికి రాయదుర్గం తాలూకా తాటిచెర్ల గ్రామందగ్గర విజిలెన్స్ అధికారులు రోడ్డుమీద కాపలా వేశారు. లారీ సమీపించగానే వారు దానిని ఆపడానికి ప్రయత్నించారు. లారీ డ్రైవర్ తెలివిగా వేగం తగ్గించి అధికారులు సమీపించగానే విపరీత వేగంతో దాటిపోయాడు. అధికారులు తప్పించుకొని జీపులో లారీని వెంబడించి లారీ డ్రైవర్లకు గురిచూసి రివాల్వర్లు ప్రేల్చారు. దురదృష్టవశాత్తు జీపు టైరు దెబ్బతిన్నది.

అధికారులను తప్పించడానికి ప్రయత్నించాడన్న నేరంపై లారీ డ్రైవర్‌మీద కేసు నమోదు చేశారు. పోలీసులు డ్రైవర్ కోసం గాలిస్తున్నారు.

రాయదుర్గం తాలూకాలోని పల్లవల్లి గ్రామంలో మైసూరు రాష్ట్రానికి తరలించేందుకు దాచిపెట్టబడిన 55 బస్తాల ధాన్యాలను విజిలెన్స్ అధికారులు వశపరచుకొన్నారు.

ఇంకొక సందర్భంలో మైసూరు రాష్ట్రానికి బియ్యం చేరవేస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేశారు.

దేశ సమైక్యం ప్రాముఖ్యం

సమైక్యతా సంఘ సమావేశం సందర్భంగా పలువురి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 5— సమైక్యతా సంఘం ప్రభుత్వ మహాసభా మొన్న సాయంత్రం నిజాం క్లబ్బు ఆవరణలో జరిగింది.

రాష్ట్రంలో, ముఖ్యంగా రాజధానిలో వివిధ వర్గాలమధ్య దాదాపు సమైక్యం అవశ్యకత గురించి పలువురు ప్రముఖులు ప్రసంగించారు. సంఘాధ్యక్షులు శ్రీ గురుముఖ్ సింగ్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

శాసనసభ డిప్యూటీ స్పీకర్ శ్రీ వాసుదేవనాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో ఇటీవల సంభవించిన సంఘర్షణలు గూండా దళాలు మూలమేనని, వర్గ సంఘర్షణలుకావని పేర్కొన్నారు.

శ్రీ గురుముఖ్ సింగ్ తమ అధ్యక్షోపన్యాసంలో సమైక్యతాసంఘం నిర్మాణావశ్యకతను వివరించి. నగరంలోని అన్ని వార్డులలోను, ప్రాంతాలలోను దీని శాఖలు ఏర్పాటుచేయాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

సంఘ సభ్యులు గూండా శిక్షణకు అవకాశం యివ్వగూడదని, ప్రజలలోని మైనారిటీల అభద్రతాభావాలను నిర్మూలించవలసిందిగా అయన సూచించారు.

బెండపూడిలో సర్పంచ్ హత్య జరిగిన స్థలం

జడ్జి పరిశీలన

రాజమండ్రి, సెప్టెంబరు 5— ఇక్కడ గత 13 రోజులుగా బెండపూడి సర్పంచ్ హత్య కేసును విచారిస్తున్న జిల్లా సెషన్సు జడ్జి శ్రీ కె. వెంకటేశ్వరరావు నిన్న బెండపూడి వెళ్ళి ఎనిమిదిన్నర నుంచి పదకొండున్నర వరకు మూడు గంటలపాటు హత్య జరిగిన స్థలాన్ని, పరిసరాలను, చుట్టుప్రక్కల వున్న వాకిళ్ళు ఇళ్ళను క్షుణ్ణంగా పరిశీలించి అనేక వివరాలను నోట్ చేసుకున్నారు.

జడ్జి కీర్తిశేషులు శ్రీ అప్పారావు ఇంటికి కూడావెళ్ళి, ఆయన వృద్ధురాలయిన తల్లిని పరామర్శించారు.

హత్యజరిగిన ఇల్లు ఒకటి, రెండవ అంతస్థులు మంగాయమ్మ, మల్యాల రాజుది.

ఈ ఇల్లు రాజోలు నుంచి అన్నవరం వైపు పశ్చిమంనుంచి తూర్పుగావెళ్లే ముఖ్యమైన రహదారి ప్రక్కనే బెండపూడి గ్రామంలోకి వెళ్ళేరోడ్డు కూడలికి ఎదురుగా వున్నది.

ఇంటి ముఖద్వారం రోడ్డుకు దక్షిణంగా వుంటుంది. ఇల్లు మూడు విభాగాలుగా వున్నది. ముందు కచేరిసావడి. ఈ కచేరి సావడికి సమీపాన ఉత్తర, దక్షిణ దిశలుగా రెండువైపుల రోపాలవంటి సిమెంటు బెంచీలు వున్నాయి. ఈ సిమెంటుబెంచీల మధ్యనే హత్యకు అప్పారావు శవం పడివున్నదట.

ఇక్కడి భాగస్థులానికి దక్షిణంగా అనేక ఇల్లు వున్నవి.

ఇంటికి వెనుకభాగంనుంచి వెనుకవున్న కొబ్బరితోటలోకి ద్వారంవున్నది. ఈ రెండు ఇళ్ళకు మధ్యవున్న భాగస్థులంలో మధ్య పశ్చిమంవైపున సిమెంటుపేవే కొంత భాగం వేసివున్నది. శవపోకముందు అప్పారావు ఇక్కడే పడిపోయాడట.

కొబ్బరితోటను, దొడ్డిని, బియ్యం మిల్లును, విద్యుచ్ఛక్తి సరఫరా తీగలను కూడా తనిఖీ చూశారు.

మరికొన్ని కీలకాంశాలను కూడా న్యాయాధిపతి నిశితంగా పరిశీలించారు.

ప్రభుత్వ న్యాయవాది శ్రీ పి. వి. రమణయ్య, ముద్దాయిల తరపు న్యాయవాది శ్రీ ఆర్. వెంకటేశ్వరరావు న్యాయమూర్తి వెంట వచ్చి ఈ పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్నారు.

పుదుచ్చేరి స్పీకర్ చే పదంతుల ఖండన

పుదుచ్చేరి, సెప్టెంబరు 5— కొందరు కాంగ్రెసువాదులు తనపై ఒత్తిడిచేసి, కాంగ్రెసు పార్టీనుంచి బలవంతంగా రాజీనామా చేయించినట్టు వెలువడిన వార్తలు నిరాధారమైనవని నిన్న పుదుచ్చేరి అసెంబ్లీ స్పీకర్ శ్రీ మూడీకృష్ణారెడ్డియార్ ప్రకటించారు.

స్పీకర్ పదవి ఉన్నత సంప్రదాయాలను పరిరక్షించడం కోసం తాను పార్టీ నుంచి రాజీనామా చేసినట్టు శ్రీ రెడ్డియార్ వివరించారు.



అర్ వర్ధి ట్రాన్సిస్టరుదాల తేలిక వాయిదాల వద్దతిపైన నెలకు రు. 10లు

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వర్ధి వాయిస్ పోర్టబుల్ (3 బ్యాండ్లు) లభించును. ధర రు. 320 ప్రతి గ్రామమునకు. పట్టణమునకు తీసుకుపోవచ్చును. ఈ రోజే వ్రాయండి.

ALL WORLD AGENCY,
Kalyanpura, DELHI-6.

వర్గీకృత ప్రకటనలు

పొందండి

జపాన్ మోడల్ అర్ వర్ధి 3 బ్యాండ్ల ట్రాన్సిస్టర

"నంద్యాల తాలూకాలో ఆకలి చావుల భయం"

శాసనసభ్యులు శ్రీ నబీసాహెబ్ ఆందోళన

నంద్యాల, సెప్టెంబరు 5— శాసనసభ్యులు శ్రీ ఎన్. బి. నబీసాహెబ్ నేడొక వ్రతికా ప్రకటన చేస్తూ, ఆ ప్రాంతం దుర్భిక్ష పరిస్థితులను ఈ కింది విధంగా తెలియచేశారు:

"పంటలు పండక, రైతులు గందరగోళం పడుతున్నప్పటికి, కర్నూలుజిల్లా నంద్యాల తాలూకాను కరవు ప్రాంతంలో చేర్చక, కూలీ జనానికి జీవనోపాధిని కల్పించక, చౌక డిపోలను తెరిపించకపోవడం లోపమే యగును.

"నా నియోజకవర్గంలో కె. సి. కాల్వ తూర్పుదిశన కొండలప్రాంతం. ఇక్కడి పెక్కు గ్రామాలలో పేద ప్రజానీకం, రైతులు క్షోభ చెప్పనలవికాదు. పంటలు లేవు, వర్షం లేదు, కూలి ప్రజానీకానికి దాతలు లేరు.

వర్షాలు లేకుంటే జరుగనున్న పరిణామాలకు కారకు లెవరో ఊహించ నలవికాదు. దేవుడు, ప్రకృతి అని ప్రభుత్వం ఊరకుంటే అమాయక ప్రజానీకాన్ని దోపిడీ దొంగలుగా తయారుచేసిన వారవుతారేమో అని నా ఆందోళన.

"అత్యవసరపు కరవు పనులను ప్రభుత్వం త్వరితంగా చేపట్టి కూలీజనానికి జీవనోపాధిని కల్పించి, ఒక్కపూట తిండి అయినా పెట్టే అవకాశం కల్పించడం న్యాయం.

"ప్రస్తుతం గ్రామాలలోను, నంద్యాల పట్టణంలోను బియ్యం పడి రు 2.25 మొదలు రు. 2.50ల వరకు, జొన్నలు ఎడి రు, 1.50వరకు అమ్ముతున్నారు. ఈ ధరలు వర్షాలు లేక ఇలాగే వుంటే ధరలను అదుపులో వుంచుకోవడం చాలా దుర్లభం.

"నంద్యాల పట్టణానికి వారానికి ఒక సారి చుట్టుపట్ల పది మైళ్ళు దూరం నుంచి వచ్చి ప్రజలు వారి నిత్యజీవితావసర వస్తువులను కొంటూ వుంటారు. కనుక ప్రభుత్వం వారు తక్షణమే నిత్యావసర వస్తువులను ప్రజానీకానికి అందుబాటులో వుండడానికి రిలీఫ్ షాపులను అధికంగా తెరవడం ముఖ్యావసరం.

"తాలూకాలో ఆకలి చావులు సంభవించగలవేమోనని నా ఆందోళన"

పెద్దపల్లి తాలూకా దుస్థితి

పెద్దపల్లి, సెప్టెంబరు 5— కరీంనగరం జిల్లా పెద్దపల్లి తాలూకాలో ఏర్పడిన దుర్భిక్ష స్థితిగురించి సర్వశ్రీ ఎస్.నందియ్య, వి.రామణయ్య, ఎస్. మురళీధరరావు, టి. కాంతారావు, బి. వెంకట్రావు, జి. నారాయణరావు, జి. నారాయణరెడ్డి, ఎస్. శివరాంలు సంయుక్త ప్రకటనలో వివరించారు.

"వీళ్ళుపండి ఎడాదులుగా మానవంటమూలలో, మంచినీటికి, పశుగ్రాసానికి కొరతపడి కరీంనగరం జిల్లా పెద్దపల్లి తాలూకాలో తీవ్రమైన కరవు పరిస్థితులు ఏర్పడి ప్రజలు చాలా భీకరావస్థలు పడుతున్నారు.

"మృగశిర, అర్ద్రలలో కురిసిన రెండు మూడు వర్షాలు తప్ప నేటి వరకు వ్యవసాయానికి అనుకూలమైన వర్షాలు కురవలేదు. చెరువు కుంటలలోకి వచ్చిన కొద్ది పాటి నీరుతో అక్కడక్కడ వేసిన పరినారు పూర్తిగా ఎండి మాడిపోయినది. తాలూకాలో వున్న ఏటి, వాగుకాల్వలవల్ల వేసిన కొద్దిపాటి పైర్లు, వాగు కాల్వలలో కూడా నీరు ఇంకి దెబ్బతిని పాడయిపోయాయి. ఎలాటి జలాధారాలు లేకున్నా కేవలం వర్షంవల్ల వండే "అన్నమాన్ తరి" అపలే పేయలేదు. వేసినచోట దెబ్బతిన్నది.

"రైతులు తీవ్రమయిన క్షామపరిస్థితులకు గురయి ఆర్థిక చిక్కులను ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం వీరినుంచి అన్నిరకాల అప్పులు, శిస్తు వసూళ్ళు ఆపాలి. వెంటనే ఈ ప్రాంతాన్ని కరవు ప్రాంతంగా ప్రకటించి తరువునివారణ చర్యలను తీసుకోవాలి.

"దుర్భిక్షానికి గురయిన గ్రామాల రైతులకు, వ్యవసాయ కూలీలకు, హరిజనులకు ఆర్థికంగా సహాయపడాలి. రోడ్లు, మైనర్ ఇరిగేషన్ ద్వారా పనులను కల్పించాలి" అని వారు తమ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

"పశువులు పశ్చరావు, గుండెరావు మొదలయిన వ్యాధులకు గురవుతున్నాయి. సుల్తానాబాద్ పందాయతి సమితి గత నెల 30వ తేదీన తీర్మానం ద్వారా అధికారుల దృష్టికి ఈ విషయం తీసుకవచ్చినది గ్రాసం లేక, వ్యాధులతో పశువులు దుర్మరణానికి గురయి చనిపోయే ప్రమాదం ఏర్పడినది.

నిజామాబాద్ జిల్లా

నిజామాబాద్, సెప్టెంబరు 5 — జిల్లా పరిషత్తు 6, 7 స్థాయి పంపుల సమావేశాలు యిటీవల జిల్లా కలెక్టర్ శ్రీ టి. ఎల్. శంకర్ అధ్యక్షతన జరిగాయి. 1967-68 సంవత్సరానికి వార్షికపరిపాలనా నివేదికను అందించారు.

నిజామాబాద్, కంఠేశ్వర్‌లో పి.బ్ల్యు.డి. బంగళా వద్ద జిల్లా పరిషత్తు గెస్టుహౌస్ నిర్మించే నిమిత్తం 90 వేల రూపాయలు మంజూరుచేయడం జరిగింది.

రోడ్ల నిర్వహణ నిమిత్తం లక్ష 78 వేల రూపాయలు, స్కూలు భవనాల మరమ్మతుల నిమిత్తం 12,800 రూపాయలు మంజూరు చేశారు.

రెండు భారి రిగ్గులు, రెండు శక్తి వంతమైన పైపు సెట్లు, ఆయిల్ యింజను కొనడానికి కలెక్టర్ చేసిన ప్రతిపాదనను ఆమోదించారు.

సాయిల్ డెస్టింగ్ లేబరేటరీ

భూసారం పరీక్షించే లేబరేటరీ నిజామాబాద్ జిల్లాలో స్థాపించనున్నట్టు జిల్లా కలెక్టర్ శ్రీ టి.ఎల్. శంకర్ వెల్లడించారు. ఈ లేబరేటరీ ఈ సంవత్సరం డిసెంబర్ నుంచి పని ప్రారంభిస్తుందని ఆయన తెలిపారు.

అభివృద్ధి మండలి సమావేశం

జిల్లా అభివృద్ధి మండలి సమావేశం భద్రాచలం ప్రైవేట్ బ్లాకులో జరిగింది

సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రసంగిస్తూ గిరిజన రైతులకు వ్యక్తిగతపూచీపై ఎరువుల ఋణాలు యివ్వబడితాయని ప్రకటించారు. భూమి తనిఖా ద్వారా భూమిపై యిచ్చే ఋణాలకు హామీ వుండడానికి ప్రభుత్వం అంగీకరించిందని కూడా ఆయన వెల్లడించారు.

గిరిజనులకు పట్టాలు యిచ్చే సమస్యను ప్రస్తావించి కలెక్టర్ వారం రోజులలోగా 3,500 ఎకరాలకు పట్టాలు యివ్వడంజరుగుతుందని హామీ యిచ్చారు. మిగతా భూములకు తరువాత యిస్తారని ఆయన అన్నారు. గిరిజనులు కానివారికి పట్టాలు యివ్వరని ఆయన స్పష్టపరిచారు.

కోళ్ళ పెంపకం ద్వారా తమ ఆర్థిక స్థోమతును పెంచుకోవలసిందిగా ఆయన గిరిజనులకు సలహా యిచ్చారు. గిరిజన గ్రామాలలో మరికొన్ని చౌక డిపోలు తెరవడానికి ఆయన వాగ్దానం చేశారు.

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కొండిలరావు యితరు అధికారులు కూడా ఈ సమావేశానికి హాజరయారు.

గిరిజనుల రాయబారం

"పట్టాలు మంజూరుచేయండి" "చౌక డిపోలు తెరవండి" అన్న అట్టలను ప్రదర్శిస్తూ గిరిజనులు ఒకపెద్ద ఊరేగింపుగా వెళ్ళి జిల్లాకలెక్టర్‌ను, అభివృద్ధిమండలి సభ్యులను కలుసుకున్నారు. మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీనాయకులు శ్రీయుతులుటి పి. ఆర్. దండ్ర, ఎర్సా సత్యనారాయణ, బుద్ధయ్యలు నాయకత్వం వహించారు.

వారి కోరికలన్నీ శ్రద్ధగావిన్న తరువాత జిల్లా కలెక్టర్ అవసరమైనచర్యలు తీసుకుంటామని హామీ యిచ్చారు.

ఒక జతఎడ్లను ఇస్తేనే తవలనీదిగా ఒక యువకుడు కోరగా ఏజన్సీప్రాంతంలో కూడా మద్యనిషేధం అమలుపరచవలసిందిగా ఒక గిరిజన మహిళ ప్రార్థించింది.

అశ్వారావుపేట సమితి

ఖమ్మం, సెప్టెంబర్ 5— అశ్వారావుపేట పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం ఇటీవల సమితిఅధ్యక్షుడు శ్రీ కె. రామారావు అధ్యక్షతన జరిగింది. సమితి ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు. సమితి సభ్యులుగా శ్రీ పులపాటి రామారావు ప్రమాణస్వీకారం చేశారు.

గిరిజన అభివృద్ధి సంస్థకం క్రింద అంకంపాలెం, అనిశారం గ్రామాలలో రెండు ఆశ్రమ స్కూళ్ళు ప్రారంభించాలని తీర్మానించారు.

సమావేశంలో అధికారులు ప్రసంగించారు. ఎరువుల నిమిత్తం, సబ్సిడీ బావుల నిమిత్తం రైతులకు యిచ్చేందుకు సమితికి ఖమ్మం జిల్లా పరిషత్ 60 వేల రూపాయలను మంజూరు చేసింది.

కృష్ణాజిల్లా నందిగామలో ఈ ఎడాది నిటివుద్దడి కారణంగా నాలుగు ఫర్లాంగుల దూరానగల అనాసగరం వద్ద చెరకుపంటకు నీరు సప్లయిచేసే బావినుంచి "క్యూ"లో నిలబడి నీటిని తెస్తున్న దృశ్యం

మొగల్తూరు సమితిచే దుర్భిక్ష ప్రాంతాలుగా నాలుగు ఫిర్కాల గుర్తింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసాపురం, సెప్టెంబరు 5— గతనెల 31వ తేదీన మొగల్తూరు పంచాయతీ సమితి ప్రెసిడెంటు శ్రీ చేగొండి సత్యనారాయణ మూర్తి అధ్యక్షతన స్థానిక కమిషన్ హైస్కూలులో జరిగిన సర్వసభ్య సమావేశంలో సమితి పరిధిలోని మొగల్తూరు, కొప్పర్రు, నరసాపురం, కాజ ఫిర్కాలలో వర్షాలులేక సస్యాలు పాడైపోవడంవలన ఆ ఫిర్కాలను క్షామప్రాంతాలుగా ప్రకటించారు.

సమితి ప్రాంతం రైతుల ఉపయోగం నిమిత్తం హేండుబోరింగు పెట్టను సమితి జనరల్ నిధులనుంచి పది వేల రూపాయలతో కొనడానికి కూడా తీర్మానించారు.

బూరుగుపల్లిలో ఎంకరేవు సమీపాన ద్యాకు కెనాల్‌వద్ద కాలినడక వంతెనకు అయే ఎస్టిమేటు సలువ 20 వేలులోను, కాజ గ్రామం గొంది గ్రామాల మధ్య గల ముదుగు కాల్వపై వంతెన నిర్మాణానికి అయ్యేఎస్టిమేటులోను, అచ్చిరాజుపాలెంవద్ద పి. దిబ్బుడి కాల్వపై రివర్సు స్లాన్సెస్ పేటిగట్టవద్ద కాలినడక వంతెన నిర్మించడానికి అయే ఎస్టిమేటు నిలువలలోను సగభాగం జిల్లాపరిషత్తు, మిగతా భాగం ఆయా పంచాయతీలు, ప్రజలు భరించడానికి పరిషత్తువారిని కోరుతూ తీర్మానించారు.

సమావేశానికి సర్పంచ్‌లు, జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ హరిబాబు, శాసనసభ్యులు శ్రీరుద్రరాజు సత్యనారాయణరాజు, నరసాపురం మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ చెరుకూరి లక్ష్మణరావు, నిడదవోలు ఎలక్ట్రికల్ డివిజనల్ ఇంజనీరు, భీమవరం డిప్యూటీ రిజిస్ట్రారు హాజరయారు.

శాసనసభులు శ్రీ గద్దె విష్ణుమూర్తి విజ్ఞప్తి

చింతలపూడి, సెప్టెంబరు 5— శాసనసభ్యులు శ్రీ గద్దె విష్ణుమూర్తి చింతలపూడి తాలూకాలో దుర్భిక్ష స్థితి గురించి ఈ కింది విధంగా తెలియజేశారు:

"ధర్మాజీగూడెం ప్రాంతంలో నూతులన్నీ వట్టిపోయాయి. శతవృద్ధులు కూడా తమ అనుభవంలో ఇంత దారుణ పరిస్థితులు చూడలేదంటున్నారు. పంచాయతీవారు బోరులు వేస్తున్నా నీరు లభ్యం కావడంలేదు.

"తాలూకాలోగల చిన్న, పెద్ద చెరువులు 496 లో మక్కినవారిగూడెం జమ్మీ చెరువులో తప్ప అన్ని చెరువులు పూర్తిగా ఎండిపోయాయి, బొగ్గరపాలెం, ధర్మాజీగూడెం, కామవరపుకోటఫిర్కాలలో దాదాపు నాట్లు పడలేదు. ప్రగడవరం, చింతలపూడి, ఎర్రగుంటపల్లి ఫిర్కాలలో కొద్దిగా నాట్లు వేశారు. మొత్తం 41 వేల ఎకరాలలో ఎనిమిది వేలను మాత్రమే సాగుచేశారు. ఒకటి, రెండు వారాలలో నీరు అందకపోతే అవి మాడిపోవడానికి సిద్ధంగా వున్నాయి.

"తమ్మిలేరు, తుమ్మూరు, ఎర్రకాల్వ, స్కీములు త్వరలో రానున్నాయని. మెట్ట తాలూకాలకు కరెంటు సప్లయికి చింతలపూడిఎన్నగూడెం, 33 కె. వి. పవర్ స్టేషను రు 25 లక్షలతో త్వరలో పూర్తి అవుతున్నందుకు రైతాంగం ఎంతో సంతోషపడుతూ ప్రభుత్వాన్ని అభినందించే తరుణంలో, ఈ కాటక పరిస్థితులు రైతులను క్రుంగదీసినవి.

"ప్రగడవరం, రేపల్ల, ఎర్రగుంటపల్లి, తాడిచర్ల, వీరంపాలెం గ్రామాలలో రెండు వందల బావులకు రెండు వారాలలో కరెంటు ఇవ్వనున్నారు. అయితే నీరు లేదని రైతులు ఆందోళన పడుతున్నారు.

"హైవేస్, పరిషత్తు రోడ్లు కాక సమితి రోడ్లను ఎక్కువ గ్రావెల్లను మంజూరు చేస్తే కూలీలకు జీవనాధారం కలుగగలదు. గత సంవత్సరం పూర్తి రెమిషన్ ఇచ్చిన గ్రామాలకు తక్షణం లక్ష రూపాయల తక్కావీ ఋణాలు ఇస్తూ, మిగతా గ్రామాలకు అయిదు లక్షలను మంజూరు చేయాలి. చౌక డిపోలు పెట్టించి, పశుగ్రాసల సబ్సిడీ పద్ధతిపై పెద్దఎత్తున అందిచేయాలి. నూతులనుల్ తుచేయడం, బోరులు వేయడం ప్రతి గ్రామంలోను వెంటనే ప్రారంభించి ప్రజానీకాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను."

డజను పవర్ డ్రిల్లుల కోసం విశాఖ కలెక్టరు నివేదన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, సెప్టెంబరు 5—జిల్లాలో నీటి కొరత వల్ల ప్రజలు చాలా ఇబ్బందులకు లవుతున్నారు. నీటి కొరత సమస్యను వెంటనే పరిష్కరించ వలసి వున్నది.

ఈ జిల్లాకు 12 పవర్ డ్రిల్లులను సరఫరా చేయవలెనని జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎల్. శివరామ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎల్. శివరామ్, జాయింట్ కలెక్టరు శ్రీ బి. ఎన్. యుగంధర్ హైదరాబాద్‌లో కలెక్టర్ల సమావేశంలో పాల్గొని తిరిగి వచ్చి జిల్లా అధికారులతో, జిల్లాలో నాలుగు సంవత్సరాలుగావున్న అనావృష్టి ఎదుర్కొనేమార్గాల గురించి సమాలోచనలు జరుపుతున్నారు.

ఈ జిల్లాకు రెండు రిగ్‌లను సరఫరా చేయడానికి ప్రభుత్వం హామీ ఇచ్చినది. అయితే, వాటిని రాతినేలలో ఉపయోగించడం కష్టం. కనుక, అదనంగా 12 పవర్ డ్రిల్లులను సరఫరా చేయమని కలెక్టరు ప్రభుత్వాన్ని అర్థించారు.

జిల్లాలోని వది తాలూకాలకు తాలూకాకు ఒకటి చొప్పున కేటాయించి, రెండిని విశాఖలో ఉంచుతారు.

ఈ జిల్లాలో ఇదివరకే ఏడుహేండు బోరింగ్ సెట్లు ఉన్నాయి ఈ యంత్రం ఎరకరా లన్నింటిని నూతులు లోతుచేయడానికి, కొత్త బావులను త్రవ్వడానికి ఉపయోగిస్తాడు.

జిల్లాలో ఇప్పుడు వేసవి వాతావరణం ఉన్నది.

రాబోవుచున్నదిగా వివరమైన కారణం చేత ఇంకా గడ్డు దినాలు ముందు ఉన్నాయని భావిస్తున్నారు. నాడు మళ్ళ పూర్తిగా ఎండిపోయాయి. ఈ సంవత్సరం ఆహార ధాన్యాల ఉత్పత్తి మరి లేనట్టే తెలుస్తున్నది

జిల్లాకు వలసిన బియ్యాన్ని సరఫరా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చినది జిల్లాలో ఉన్న రెండు వేల టన్నుల మైలోసుఇక్కడి వివియోగానికేఉంచుతారు.

జిల్లాలో క్షామ నివారణ కార్యక్రమాలకు ఇటీవల ప్రభుత్వం కేటాయించిన 22 లక్షల రూపాయలు ఖర్చు అయిన తరువాత మరి 30 లక్షలను మంజూరు చేయడానికి ప్రభుత్వం వాగ్దానం చేసినట్టు తెలుస్తున్నది.

సావరకోట సమితి

సావరకోట, సెప్టెంబరు 5— సావరకోట పంచాయతీ సమితి ఉపాధ్యక్షులు శ్రీ మామిడ వాసుదేవరావు ఈ కింది విధంగా విజ్ఞప్తి చేశారు:

"సావరకోట పంచాయతి సమితికి చెందినమూడు 290 గ్రామాలు క్షామానికి గురయ్యాయి. కొన్ని వల్లపు ప్రాంతాలలో ఊడ్పిన వరిపైరు ఎండిపోయినది. వరినారు పూడ్పుకు పనికిరాకుండా నాశనమయిపోయినది.

"గత సంవత్సరం కూడా వర్షాభావం వలన ఈ ప్రాంతం దుర్భిక్షానికి గురిఅయినప్పటికి ప్రభుత్వం సహాయం అంతగా లభించలేదు.

"ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. బియ్యం దొరకక పేదప్రజలు, కూలీలు కడకటలాడిపోతున్నారు. రైతుల ఆందోళన చెప్పనలవికాదు.

"ప్రభుత్వం చౌక డిపోలను గ్రామ గ్రామాన నెలకొల్పడం ద్వారా తీవ్రమైన కాటకాన్ని ఎదుర్కోవలెనని, సమితిని క్షామ ప్రాంతంగ గుర్తించి సహాయక కార్యక్రమాలు అమలుపరచవలెనని కోరుతున్నాను".

'మామట్టుకు మేము ఇంత గడ్డు కాలాన్ని చూడలేదు'

పెక్కలి ప్రాంతం శతవృద్ధుల భయాందోళన

పెక్కలి, సెప్టెంబరు 5— గత వారం రోజులుగా పెక్కలి తాలూకాలో పర్యటించి గ్రామీణ పరిస్థితిని పరిశీలన చేసిన శాసనసభ్యులు శ్రీ నిద్దర్ల రాములు స్వతంత్ర పార్టి స్టేటు కౌన్సిల్ సభ్యులు శ్రీ కొర్ల హరికృష్ణచౌదరి అక్కడి పరిస్థితులను ఈ కింది విధంగా తెలియచేశారు:

"గత రెండేళ్ల అనావృష్టివల్ల ఈ తాలూకాలో పంటలు పోయాయి. గోదుచుట్టుపై రోకటిపోటువలె ఈ సంవత్సరం కూడా వర్షాభావం వల్ల చెరువులో నీరు లేదు. మంచినీళ్ల బావులు ఇంకిపోయాయి వరినారు మాడిపోయినది, వేరుశెనగ, చోడి, ఉడద తదితర మెట్ట పైరులు మచుక్కయినా కనిపించడం లేదు, అడిపా దడపాఎదిన జల్లులవల్ల అక్కడక్కడ వదినినాట్లు ఎండిపోయాయి. గత 80,90 సంవత్సరాల నుంచి ఏనాడు కనివినిఎరుగని భీకర క్షామం ఎల్లెడల అలముకొని వున్నట్టు శతవృద్ధులు చెబుతున్నారు. నిరాశ, భయాందోళనలు ప్రస్ఫుటమవుతున్నాయి.

"ప్రజా జీవితనమే దుర్భరమై, అరాచక పరిస్థితులకు అలవాలమయ్యే ప్రమాద పరిస్థితులు సంభవించడానికి తావు ఇవ్వకుండా కడు జాగరూకతతో వ్యవహరించవలసిన బాధ్యత ప్రభుత్వానిదే

"కరవు నివారణ కార్యక్రమాలు పెద్ద పెట్టున గ్రామ గ్రామాన తలపెట్టు జన సమూహాన్ని ఆదుకోవాలి. కరవు నివారణ సహాయక కార్యక్రమాలు తాత్కాలిక ఉపశమనం కలుగ చేయడానికేకాక శాశ్వత రక్షణ కలుగచేసేటట్టు రూపొందించవలసినదిగా కోరుతున్నాము."

"కీలక" కరవు

ఐద్వేలు, సెప్టెంబరు 5— కవి, వివి ఎరుగని విధంగా వచ్చిన దుర్భర క్షామం నుంచి పశువులు అస్థుపంజరాలు గోళ్ళతున్న దుస్థితినుంచి ప్రభుత్వం కాపాడవలెనని మాజీ శాసనసభ్యులు శ్రీ నాగిరెడ్డి సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు.

"ధాతనామ సంవత్సరంలో ఏర్పడిన మూడు సంవత్సరాల భయంకరి క్షామం నుంచి ప్రభుత్వం రక్షించినదని పెద్దలు చెప్పగా విన్నాము. నేడు కడప జిల్లాలో సగటున అన్ని తాలూకాలలోను దుర్భర క్షామం చుట్టి వున్నది. నాటి "ధాత" కరవుకంటే నేటి "కీలక" కరవు ఏమాత్రం తీసిపోలేదు.

"ఐద్వేలు, సిద్ధవటం తాలూకాలలోని కొన్ని పంచాయతీలు తప్ప ఈ జిల్లాలోని తక్కిన ప్రాంతాలలో కరవు విలయతాండవం చేస్తున్నది. మధ్యతరగతి సన్నకారు రైతాంగం ఇండ్లలో తిండి గింజలు బొత్తిగా లేవు. ధాన్యంవున్న కొద్ది కుటుంబాలవారు బైటకు పూపడం లేదు. కూలీలకు పనులలేక, పశువులకు గ్రాసంలేక పశువులను రక్షించుకొనేదానికి రైతులు నానా అవస్థలు పడుతున్నారు.

"ఇదే పరిస్థితులలో రాజంపేట, రాయచోటి తాలూకాలు కూడా వున్నాయి. జమ్మలమడుగు, కమలాపురం, పులివెందుల తాలూకాలు పూర్తి మెట్టప్రాంతాలు కావడంతో అక్కడక్కడ వేసిన వేరుశనగ తదితర పంటలు పూర్తిగా ఎండిపోయాయి. ఇక, ప్రొద్దుటూరు, కడప తాలూకాలు కె.సి.కాల్వ ఆయకట్టులో పదింట ఒక్కభాగం మాత్రం వున్నది. అయినా కె. సి. కాల్వ నీరు తక్కువగా లభించనందున కొన్ని భూములలో వేసిన నాట్లు ఎండిపోయాయి. కొన్నిటిలో ఇంతవరకు నాట్లు వేయలేదు.

"ప్రభుత్వం ఈ జిల్లాను కరవు ప్రాంతంగా ప్రకటించి కరవు నివారణకు వలసిన కార్యక్రమాలను ప్రవేశపెట్టి చౌక ధాన్యం డిపోలను పెట్టాలి, కూలీలకు పనులను కల్పించాలి. శాశ్వతంగా ఉపయోగపడే జలాధార నిర్మాణాలను చేపట్టాలి."

పశ్చిమ గోదావరి మెట్ట ప్రాంతాల పంటల స్థితి

జిల్లా పరిషత్తు చెయిర్మన్ శ్రీ హరిబాబు, శాసనసభ్యులు శ్రీ కృష్ణారావు వివరణ

పేదలకు కరవుపనుల కల్పనకోసం శ్రీ బాపినీడు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఏలూరు, సెప్టెంబరు 5— పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ చేగొండి వెంకటహరిరామజోగయ్య (హరిబాబు), శాసనసభ్యులు శ్రీ అల్లూరి కృష్ణారావు నేడొక సంయుక్త వ్రతికా ప్రకటనను విడుదలచేస్తూ కళకళలాడే పశ్చిమ గోదావరి నేడు దుర్భిక్షంతో తాండవమాడుతున్నదని, వేలాది ప్రజలు తినడానికి తిండి, చేయడానికి పని, త్రాగడానికి నీరు లేక కడకటలాడి పోతున్నారని, ఈ హృదయ విదారకమైన స్థితిలో ప్రభుత్వం తక్షణ సహాయక చర్యలను తీసుకొనకుంటే ముఖ్యంగా గోపాలపురం, విడిదవోలు, పోలవరం, బుట్టాయగూడెం, చింతలపూడి, కొయ్యలగూడెం, నల్లజర్ల, భీమడోలు, పెదపాడు సమితి వంటి మెట్ట ప్రాంతాలలో ఆకలి చావులు సంభవించే ప్రమాదం వున్నదని హెచ్చరించారు.

భీమవరం, చింతలపూడి, కొవ్వూరు, నరసాపురం, పోలవరం, తాడేపల్లిగూడెం, తణుకు తాలూకాలలో వర్షాలు లేక పోవడం చేత రైతాంగం తీవ్రమైన ఆందోళన చెందుతున్నదని, 72 శాతం పంట కూడ చేతికి అందకుండా పోయే పరిస్థితి దాపురించినదని పోలవరం తాలూకాలో ఒకే ఒక్క రాజానగరం రిజర్వాయరులో కూడా నీరు లేకుండా పోయినదని, కాడేపల్లిగూడెం తాలూకా పంట ప్రాంతాలలో కూడా వ్యవసాయానికి సరిపోయేటంత నీరు కాల్వలలో లేదని వారు అన్నారు.

ఏలూరు, కొవ్వూరు, తాడేపల్లిగూడెం తాలూకాలలోని చెరువులు, దాబులు పూర్తిగా ఎండిపోయాయని, పోలవరం తాలూకాలో ఈ పరిస్థితి మరీ దుర్భరంగా తయారయినదని, ఏలూరు, తాడేపల్లిగూడెం మొదలైన తాలూకాలలోని మెట్టప్రాంతాలలో కనీసం త్రాగడానికి కూడ నీరులేని పరిస్థితి ఏర్పడినదని, ఎరువులకు గ్రాసం దొరకని దుస్థితి ఏర్పడిందని శ్రీ హరిబాబు, శ్రీ కృష్ణారావు వివరించారు.

"నిత్య జీవితావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరగడంవల్ల సామాన్య మానవుల జీవితం దుర్భరంగా తయారవుతున్నది. వేలాది వ్యవసాయ కూలీలు పనులు లేక నిరుద్యోగులై తినడానికి తిండి లేక అల్లాడిపోతున్నారు." అని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

పశ్చిమ గోదావరి జిల్లాను కూడా ఈపరి స్థితులను దృష్టిలో వుంచుకొని కరవు ప్రాంతంగా ప్రకటించి జిల్లాలోని అన్ని ప్రాంతాలలోను చౌక డిపోలను తెరవవలెనని, ఒక్కొక్క హరిజన కుటుంబానికి రు. 250 ల వరకు తక్కావీ ఋణం ఇప్పించవలెనని, మంచినీటి సదుపాయం కలిగించేందుకు అవసరమైన బోరింగులను వేయించడం, నూతులు లోతు చేయించడం చేయవలెనని, వ్యవసాయ కూలీలకు పని కల్పించే నిమిత్తం రోడ్లు నిర్మాణం, తదితర కరవు పనులను చేపట్టడానికి తక్షణమే సొమ్మును శాంక్షన్ చేయించవలెనని, శిస్తు రెమిషన్ మంజూరు చేయవలెనని వారు అభ్యర్థించారు.

శ్రీ బాపినీడు విజ్ఞప్తి

ఏలూరు, సెప్టెంబరు 5— పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపినీడు ఈ కింది విధంగా విజ్ఞప్తిచేశారు:

"పశ్చిమ గోదావరి జిల్లాలో మెరక ప్రాంతాలయిన చింతలపూడి, భీమడోలు, నల్లజర్ల, పోలవరం, కొయ్యలగూడెం, బుట్టాయగూడెం, కొవ్వూరు, విడదవోలు, గోపాలపురం, పమితులలో మెరక పైరులు గాని, వరి పైరులుగాని వేయలేదు.

"కరవు పనులను చేయించి పేదలను కరవు బాధనుంచి తప్పించవలసి వున్నది. మెట్ట ప్రాంతాలలో శాశ్వత నీటి సరఫరా పనులను వెనువెంట చేయించవలసివున్నది.

"పేదలకు చౌక రేషన్ డిపోలను తెరవాలి. మంచినీటి సరఫరాకు ఏర్పాటు చేయాలి.

ముఖ్యమంత్రి, రెవిన్యూశాఖ మంత్రి వెంటనే ఈ ప్రాంతాలలో పర్యటించి పూర్తి సహాయాలను అందించాలి."

స్వతంత్ర పార్టీ విజ్ఞప్తి

గుడివాడ, సెప్టెంబరు 5— మొన్న గుడివాడ నియోజక వర్గం స్వతంత్రపార్టీ సమావేశం జరిగినది. జిల్లా పార్టి ప్రెసిడెంటు శ్రీ మండలి వెంకటస్వామి అధ్యక్షత వహించారు. జిల్లా పార్టి ప్రధాన కార్యదర్శి శ్రీ బి. వి. రెడ్డి, జిల్లా స్వతంత్ర యూత్ ఫోరం ప్రధాన కార్యదర్శి శ్రీ ఈడ్పుగంటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పత్తికలపై ప్రభుత్వం విధించిన బిల్లు పట్ల సమావేశం వారు ఆందోళన వ్యక్తం చేశారు దెల్లా రైతులపై విధించిన డ్రైనేజి సెస్సు అక్రమమని ఈ సమావేశం వారు భావించారు, అనావృష్టికి గురైన ప్రాంతాలకు సత్వర సహాయం అందిచేయవలెనని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

భారత సేవక్ సమాజ్ మాజీ అధ్యక్షుని పర్యటన

బందరు, సెప్టెంబరు 5— అనావృష్టి కారణంగా కృష్ణాజిల్లాలో ఏర్పడిన దుర్భిక్ష ప్రాంతాలను భారత సేవక్ సమాజ్ జిల్లా మాజీ చైర్మన్ శ్రీ తూమాటి బాల కోటేశ్వరావు పర్యటించి పరిశీలన పరిజ్ఞానాలను, ప్రజావసరాలను వివరిస్తూ ప్రభుత్వం తక్షణ సహాయ కార్యక్రమాలను ప్రజలకు, రైతులకు అందచేయవలసినదిగా విజ్ఞప్తిచేశారు.

రైతులకు భూమి శిస్తును వెంటనే రద్దు చేయవలెనని, పశుగ్రాసాన్ని ఉచితంగా సంపిణీ జరపవలెనని. గ్రామీణ ప్రాంతాలలో సహా చౌకధర బియ్యం డిపోలను నెలకొల్పవలెనని ఆయన సూచించారు.

"నూజివీడు తాలూకాకు ఆరువందల నూతులు"

మంజూరుకై ప్రభుత్వానికి సమితి అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నూజివీడు, సెప్టెంబరు 5— తాలూకా గ్రామాలు ఎదుర్కొంటున్న తీవ్రదుర్భిక్షం, అనావృష్టి క్షామ పరిస్థితుల దృష్ట్యా, ప్రజలకు త్రాగడానికి కూడ మంచినీరు లభ్యం కావి దృష్ట్యా, సామాన్య, మధ్యతరగతి, పేద ప్రజానీకం జీవనోపాధి నిమిత్తం పని, పాటలు దొరకకపోవడం దృష్ట్యా క్షామ పరిస్థితిని పరిశీలించి తగు చర్యలను వెంటనే గైకొనడానికి నూజివీడు పంచాయతీ సమితి భవనంలో సమితి ప్రెసిడెంటు శ్రీ ఆళ్ళ అప్పారావు అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిగినది.

మాజీమంత్రి, శాసనసభ్యులు శ్రీ మేకా రంగయ్యప్పారావు, సమితి ఉపాధ్యక్షులు శ్రీ ఎం. వి. కె. అప్పారావు, పంచాయతీల సర్పంచ్‌లు పాల్గొని ప్రభుత్వాన్ని సమావేశ తీర్మానం ద్వార సత్వర సహాయక కార్యక్రమాలను అమలు జరిపేటట్టు కోరారు.

సమితి అత్యవసర సమావేశంలో ప్రభుత్వం నాగార్జునసాగర్ కాల్వల త్రవ్వకాన్ని వెంటనే చేపట్టవలెనని, తమ్మిలేరు, రామిలేరు మధ్యప్రాంతాన్ని నాగార్జునసాగరు ప్రథమ దశలోనే చేర్చించవలెనని, మంచినీటికొరత నివారణకు, వ్యవసాయానికి రిగ్గులను సరఫరా చేయవలెనని. విద్యుచ్ఛక్తిలేని గ్రామాలకు వెంటనే విద్యుచ్ఛక్తిని సరఫరా చేయవలెనని వ్యవసాయం, ఆహార పంటలను పండించు

పరిపాలనా సంస్కరణల సంఘం నివేదిక

శ్రీ హనుమంతయ్య వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5— కేంద్ర ప్రభుత్వ యంత్రాంగం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలపై పరిపాలనా సంస్కరణల సంఘం నివేదికను రూపొందిస్తున్నట్టు ఆ సంఘం అధ్యక్షుడు శ్రీ కె హనుమంతయ్య విన్నవించారు.

ఈ విషయాన్ని గురించి విన్న రాత్రి రేడియోలో ప్రసంగిస్తూ, రిక్రూట్ మెంట్, ట్రైనింగ్, ప్రమోషన్‌లకు సంబంధించిన సమస్యలపై ఎరిలేంక బృందాల నివేదికలను పరిశీలనా సంస్కరణల సంఘం ప్రస్తుతం చర్చిస్తున్నదని ఆయన అన్నాడు.

గత రెండున్నర సంవత్సరాల కాలంలో ఈ కమిషన్ అరు నివేదికలను తయారుచేసినదని, రాసన్న మూడు, నాలుగు మాసాల కాలంలో కనీసం మరి మూడు నివేదికలను సమర్పించగలదని ఆశిస్తున్నామని శ్రీ హనుమంతయ్య చెప్పారు.

ఇప్పటి వరకు 15 అధ్యయన బృందాలు, నిపుణుల సంఘాలు 11 వేల పేజీలకల నివేదికలను సమర్పించినవని అన్నారు.

విపణి వీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, సెప్టెంబర్ 5—

వెండి 1 కిలోగ్రామ్	560.00
10 గ్రాములు	5.70

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో	380.00
పాలకొల్లులో	330.00
అమలాపురంలో	300.00

ధాన్యం (కొత్తవి)

అక్కుపట్టి	51.50
నెంబర్లు	—

బియ్యం (కొత్తవి)

అక్కుపట్టి	108.00
నెంబర్లు	120.00

అపరాలు

కందులు	115.00
మినుములు	132.00
పెసలు	118.00
శనగలు	102.00
వేడుశనగ నూనె	369.50

మద్రాసు, ఆగస్టు 5— (ఓపెనింగ్)

వేడుశనగపప్పు	142.00
వేడుశనగ నూనె	347.00
వేడుశనగ పిండి	70.00
ఆముదం నూనె	270.00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, సెప్టెంబర్ 5—

శ్రీ కె. జయప్రకాష్ రావు అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా ఉన్నాయి. ఫోన్ : నెం. (43989)

(ధరలు 100 కె. జి. లకు)

తెల్ల జొన్నలు	108.00	107.00
దప్పి జొన్నలు	88.00	98.00
పచ్చ జొన్నలు	90.00	93.00
పసుపు	460.00	515.00
కందులు	118.00	122.00
సర కందులు	115.00	120.00
పెసలు	120.00	123.00
మినుములు	138.0	140.00
శనగలు	100.00	105.00
ఉలవలు (నల్లవి)	85.00	89.00
బెల్లం	155.00	195.00
తైదులు	68.00	70.00
మొక్క జొన్నలు	93.00	95.00
మిరపకాయలు	180.00	270.00
చింతపండు	125.00	210.00
ఉల్లిగడ్డలు	66.00	68.00
గోధుమలు (షర్బతి)	135.00	136.00
మక్క గోధుమలు	136.00	—
కుసుమలు	88.00	95.00
నువ్వులు	170.00	200.00
ఇలాతిపలుకులు. పెద్దవి	195.00	200.00
ఆముదాలు	105.00	108.00
వత్తి గింజలు	65.00	80.00
పెద్ద కందిపప్పు	170.00	176.00
చిన్న కందిపప్పు	155.00	160.00
మినప్పప్పు	180.00	185.00

6-9-68 నుండి
ఉదయం ఆటతో ప్రారంభం
నవరంగ్ — విజయవాడ
7 శని, 8 ఆదివారం మాత్రమే
ఉదయం ఆటలు కలవు.
రోజూ 3 ఆటలు

Marisa... the contessa who plays a new game with him called Lover's Roulette!

Casanova '70

A Joseph E. Levine presentation in Color
A GOODWIN RELEASE

ముందెన్నడూ కనివిని ఎరుగనటువంటి
ప్రేమ రాత్రులు
(కలర్‌లో)

కమ్మర్షియల్ ఇంజనీరింగ్ ఎంటర్‌ప్రైజెస్
28-15, 26, నూర్యాబాగ్, విశాఖపట్టణము-2.

వారు అవ్వాని ఓర్లికాన్ ఎలక్ట్రోడ్స్ అండ్ ఎక్విప్‌మెంటు శ్రీకాకుళం, విశాఖ, తూర్పు గోదావరి జిల్లాలలో అమ్మకమునకు డిస్ట్రిబ్యూటర్లుగా నియమింపబడినారని తెలియజేయ సంతోషిస్తున్నారు.

వంపు పెట్టు, మోటార్లు, ఆయిల్ ఇంజన్లకు డీలర్లు విశాఖపట్టణములో G. E. C. ప్రాడక్టులకు ప్రత్యేక స్టాకిస్టులు.





Printed and Published by K. L. N. Prasad at Andhra Printesr Ltd., Vijayawada-2. Editor : Narla Venkateswara Rao.